ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275


# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 07-04- 2024 | సంపుటి:15 , సంచిక:06, నిజామాబాద్ పేజీలు:12, వెల:3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## తెలంగాణలో బీజేపీ బీ టీమ్‌ను

# మట్టికరిపించాం



### లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీనీ ఓడిస్తాం.. గెలుపు మాదే

### చిన్న పిల్లాడు పిలిచినా తక్షణం తెలంగాణలో వాలిపోతా

### ఇక్కడి ప్రజలతో నాది కుటుంబ, ఆత్మీయ బంధం

### జీవితాంతం మీ వెంటే: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి): "గత ముఖ్యమంత్రి (కేసీఆర్) తెలంగాణలో వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేయించారు. నిఘా సంస్థలు, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు. వేలాది ఫోన్లు ట్యాప్ చేసి, ప్రభుత్వం మారగానే ఆ డేటాను ధ్వంసం చేసి, పరికరాలను నదిలో పడేశారు. రాష్ట్రంలో పలు వర్గాలను బెదిరించి, భయపెట్టి, బలవంతంగా వసూళ్లు చేశారు. కొత్త ప్రభుత్వం ట్యాపింగ్‌పై విచారణ ప్రారంభించడంతో వాస్తవాలన్నీ వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్ తరహాలోనే.. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ను ఎక్స్‌టార్షన్ డైరెక్టరేట్ (బలవంతపు వసూళ్ల డైరెక్టరేట్)గా మార్చేసింది" అని కాంగ్రెస్ అగ్ర నేత

2లో

## ఏదంటే అది మాట్లాడితే

# ఊరుకోం

### చర్లపల్లి జైల్లో.. చిప్పకూడు తినిపిస్తా

### కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

### నమో అంటే నమ్మించి మోసం.. ఉత్తరాది, దక్షిణాది చిచ్చుకు కుట్ర

### మా పాలన నచ్చితే 14 సీట్లివ్వండి.. తుక్కుగూడ సభలో రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తుక్కుగూడ జనజాతర సభ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హెచ్చరికలు జారీ చేశారు. తమ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోనని, చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని అన్నారు. అధికారంపోయింది, కాలు విరిగింది.. కూతురు జైలుకు వెళ్లిందని మానవత్వంతో ఇన్నాళ్లూ మర్యాదపూర్వకంగా వ్యవహరించామని తెలిపారు. "మమ్మల్ని ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు. నేను పెద్దలు జానారెడ్డిలా కాదు. నేను రేవంత్‌రెడ్డిని బిడ్డా! నువ్వు మాట్లాడే లత్కోరు, లఫంగి మాటలకు..

తరువాయి 2వ పేజీలో...

# కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ

### గీతారెడ్డి అనుచరుడిగా రాజకీయాల్లోకి



### 2 సార్లు టికెట్ రాకపోవడంతో నిరాశ

### 2018, 23లో బీజేపీనుంచి పోటీ

### తాజాగా కాంగ్రెస్‌లోకి.. ఆయనకే టికెట్

న్యూఢిల్లీ/సికింద్రాబాద్ ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి): కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణన్ శ్రీగణేశ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలతోపాటే కంటోన్మెంట్ ఉప ఎన్నికకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. కంటోన్మెంట్‌లో విజయం సాధించాలని భావిస్తున్న కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్ కన్నా ముందుగానే అభ్యర్థిని ప్రకటించింది. కాగా, మాజీ మంత్రి గీతారెడ్డి అనుచరుడిగా రాజకీయాల్లోకి వచ్చిన శ్రీగణేశ్ కంటోన్మెంట్ ప్రజలకు సుపరిచితుడే. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ కాంగ్రెస్ సీటు ఆశించినా.. నిరాశే మిగిలింది. దీంతో 2018లో బీజేపీలో చేరి, ఆ పార్టీ నుంచి పోటీ చేసినా.. విజయం దక్కలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి... 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. కానీ, సిటింగ్ ఎమ్మెల్యే సాయన్న మృతితో ఆయన వారసురాలైన లాస్య నందితకు బీఆర్ఎస్ టికెట్ దక్కింది. ఈ నేపథ్యంలో శ్రీగణేశ్ మళ్లీ బీజేపీలో చేరి, ఆ పార్టీ నుంచి పోటీకి దిగారు. అనూహ్యం గా 41,888 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన గద్దర్ కుమార్తె వెన్నెల మూడో స్థానంలో నిలిచారు. ఈ ఉప ఎన్నికలో కాం గ్రెస్ టికెట్ కోసం ఇటీవల వెన్నెలతో పాటు అద్దంకి దయాకర్, సర్వే సత్యనారాయణ పోటీపడ్డారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో మైనంపల్లి హన్మంతరావు ద్వారా కాంగ్రెస్‌లో చేరిన ఎన్.శ్రీగణేషనే అదృష్టం వరించింది.

## సీఎం గుంపు మేస్త్రీ..

# ప్రధాని తాపీ మేస్త్రీ

### కేసీఆర్‌పై కోపంతో పంటలకు నీళ్లివ్వలేదు

### నేతన్నల సమస్యలపైనా దీక్షలు : మాజీ మంత్రి కేటీఆర్



సిరిసిల్ల ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి): "కేసీఆర్‌ను బద్నాం చేయాలె. బీఆర్ఎస్‌ను ఖతం చేయాలె. రాష్ట్రంలో కాంగ్రెస్ రాజకీయం విధానం ఇదీ. బూతులు మాట్లాడడం, నోరు పారేసుకోవడం తప్ప ఈ ముఖ్యమంత్రికి పంటలు నీళ్లిచ్చే మొహం లేదు. పైసలిచ్చే దమ్ము గానీ.. రైతు బంధు ఇచ్చే తెలివి గానీ లేదు. సీఎం గుంపు మేస్త్రీ అయితే.. ప్రధాని మోదీ తాపీ మేస్త్రీ లెక్క. ఇద్దరూ కలిసి తెలంగాణ గొంతును బంద్ చేయాలి.. సమాధి కట్టాలి.. అని చూస్తున్నారు" అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు దీక్షలు నిర్వహించారు. సిరిసిల్లతోపాటు వేములవాడలో నిర్వహించిన రైతు దీక్షల్లో కేటీఆర్ మాట్లాడుతూ ఏడు పదుల వయస్సులో ఆరోగ్యం బాగా లేకపోయినా పలు జిల్లాలకు కేసీఆర్ స్వయంగా వెళ్లి రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చారని, అదే బాటలో అన్ని నియోజకవర్గాల్లోని అన్నదాతలకు గులాబీదండు అండగా ఉందని చాటి చెప్పేందుకే రైతు దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. రుణమాఫీతోపాటు ధాన్యానికి రూ.500 బోనస్ వస్తుందన్న ఆశతో రైతులు కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించారని అన్నారు. పాలు ఇచ్చే బర్రెను పంపించి, పొడిచే దున్నపోతును తెచ్చుకున్నామంటూ.. ఇప్పుడు తేలు కుట్టిన దొంగ లెక్క చెప్పలేక బాధ

తరువాయి 2వ పేజీలో...

## మండలాధ్యక్షులపై

# అవిశ్వాసం సబబే




### - సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్

### - కొత్త చట్టంలో 'సేవింగ్' క్లాజ్ ఉన్నందున పాత రూల్స్

### - చెల్లుతాయని స్పష్టీకరణ

హైదరాబాద్: మండల ప్రజాపరిషత్ సభ్యుల విజ్ఞప్తికి అనుగుణంగా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఆర్డీవోలు అవిశ్వాస తీర్మాన నోటీసులు జారీచేయడం సబబేనని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఇటీవల సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. సంగారెడ్డి జిల్లా జిన్నారం ఎంపీపీ డి.రవీందర్ గౌడ్ తమ విశ్వాసం కోల్పోయారని

తరువాయి 2వ పేజీలో...

# మీ కాల్ రికార్డ్స్.. హంతకుల ఫోన్ రికార్డ్స్‌తో ఎందుకు మ్యాచవుతున్నాయి

### అవినాష్‌రెడ్డి అహంకార మదంతో మాట్లాడుతున్నారు : ఏపీ పీసీసీ చీఫ్, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిల

కడప ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి): వైఎస్ వివేకానంద హత్య కేసులో న్యాయం చేయాల్సిన అన్నే చెల్లెళ్లపైనే నిందలు మోపుతున్నారని, అవినాష్‌రెడ్డి అహంకార మదంతో మాట్లాడుతున్నారని ఏపీ పీసీసీ చీఫ్, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిల మండిపడ్డారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. వైకాపా ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. "మేము వివేకానంద హత్య గురించి మాట్లాడుతుంటే అవినాష్‌రెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావటం లేదు. మీరు త్యాగమూర్తి అయితే హంతకులతో మీకు సంబంధాలు ఎలా ఉన్నాయి? మీ కాల్ రికార్డ్స్, హంతకుల ఫోన్ రికార్డ్స్ తో ఎందుకు మ్యాచ్ అవుతున్నాయో చెప్పండి. హత్య మీరు చేయకపోతే సీబీఐ విచారణ ఎందుకు వద్దు అన్నారు. నేను వైఎస్ షర్మిలా రెడ్డి కాదట... నేను వైఎస్ కి పుట్ట లేదట. వివేకాను సునీతా రెడ్డి హత్య చేయించింది అని నిందలు మోపారు. హంతకులను చట్టసభలకు పంపొద్దని నేను ఎంపీగా పోటీ చేస్తున్నా. అవినాష్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతు న్నారు. మేము బురద చల్లుతున్నామని అంటున్నారు. ఇన్ని మాటలు చెప్పే బదులు కేసుతో సంబంధం లేదు అని చెప్పొచ్చు కదా. గూగుల్ మ్యాప్స్‌కి, మీకు సంబంధం లేదు అని చెప్పొచ్చు కదా. సీబీఐ విచారణ అంటే ఎందుకు భయపడ్డారు చెప్పండి. ఇల్లంతా రక్తం ఉంటే 'హార్ట్ అటాక్'తో చనిపోయారు అని ఎందుకు అబద్ధం ఆడారో చెప్పండి" "ఇలాంటి వాళ్ళు ఇప్పుడు మన నాయకులు. ఒకరోజు ఇదే అవినాష్ రెడ్డి కోసం నేను ఎంపీ సీటు వదులుకున్నా. వివేకా నన్ను పోటీ చేయాలని అడిగితే 'వద్దు' అని చెప్పా. నేను ఎంపీ సీట్ కావాలనుకుంటే ఆరోజే వచ్చేది. అవినాష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచిందే నేను. జగన్ కోసం 3,200 KM పాదయాత్ర చేశా. ఒక్కరోజు కూడా పదవి కావాలని అడగలేదు. ఈ రోజు కనీసం కనికరం కూడా లేకుండా మాట్లాడుతున్నారు. సునీతను, నన్నూ అవమానిస్తున్నారు. అహంకారంతో మదమెక్కిన మాటలు మాట్లాడుతున్నారు. వైఎస్ వివేకా నాకు చిన్నాన్న. నన్ను ఎత్తుకొని పెంచారు. ఆనాడు ముందుచూపుతోనే నన్ను కడప ఎంపీగా పోటీ చేయాలని అడిగారు. నన్ను ఒప్పించే ప్రయత్నం చేశారు. అప్పుడు నాకు అర్థం కాలేదు. వివేకా మాట విని ఉంటే ఇన్ని అనర్థాలు జరిగి ఉండేవి కావు. వివేకా హత్య జరిగి 5 ఏళ్లు దాటింది. ఈనాటికీ హంతకులకు శిక్ష పడలేదు. చివరికి 'వివేకా బిడ్డ చంపింది' అని ముద్ర వేశారు. న్యాయం కోసం సునీత ఎక్కని గడప లేదు. తిరగని కోర్టులు లేవు. ఒక పెద్ద మనిషి హత్య జరిగితే ఇంతవరకు న్యాయం జరగలేదు. సీఎం జగన్ కేసును పట్టించుకోవడం లేదు. సొంత చిన్నాన్న చనిపోతే సహాయం కూడా లేదు. స్వయంగా జగన్ హంతకులను కాపాడుతున్నారు. ఈ 5 ఏళ్లు హంతకులను కాపాడి మళ్లీ వాళ్లకే సీట్ ఇచ్చారు. ఇది అన్యాయం, అధర్మం. హత్య చేసిన వాళ్లకు సీట్ ఇవ్వడం వల్లే నేను ఎంపీగా పోటీ చేస్తున్నా. ప్రజలు నన్ను గెలిపించాలని కోరుకుంటున్నా" అని షర్మిల అన్నారు.



# తెలంగాణలో బీజేపీ బీ టీమ్‌ను మట్టికరిపించాం

మొదటి పేజీ తరువాయి...

రాహుల్ గాంధీ మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ బీ–టీమ్ (బీఆర్ఎస)ను ఓడించామని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏనాటికైనా మేడిన్ చైనాను మేడిన్ తెలంగాణ వెనక్కి నెట్టాలని ఆకాంక్షించారు. తెలంగాణలో చిన్న పిల్లాడు పిలిచినా తక్షణం వాలిపోతానని భరోసా ఇచ్చారు. తుక్కుగూడలో శనివారం నిర్వహించిన జన జాతర సభకు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో (గ్యారంటీ కార్డు)ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే మహిళలు, యువత, రైతులు తదితర వర్గాలకు అమలు చేయనున్న పథకాలను వివరించారు. కేంద్రంలో మోదీ పాలనను.. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును దునుమాడారు. "ప్రపంచంలోనే అతి పెద్ద వాషింగ్ మెషీన్‌ను బీజేపీ నడుపుతోంది. దేశంలోని అత్యధిక అవినీతిపరులు ఇప్పుడు మోదీ వెంటే ఉన్నారు. ప్రపంచంలో అతి పెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్లు. 'పైసలు ఇచ్చుకోండి.. దందాలు చేసుకోండి' అన్నది దాని నినాదం. వ్యాపారులందరినీ దానిని అడ్డు పెట్టి బెదిరించారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితాను చూస్తే.. వాళ్ల వ్యాపారాలన్నీ బయటపడతాయి. సీబీఐ ఓ సంస్థపై దాడులు చేస్తుంది. అదే సంస్థ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కోట్లాది రూపాయలు బీజేపీకి ఇస్తుంది. ఆ తర్వాత సదరు సంస్థకే వేలాది కోట్ల రూపాయల మౌలిక సదుపాయాల కాంట్రాక్ట్ దక్కుతుంది" అని ఆరోపించారు. మీడి యా, ధన బలం, నిఘా సంస్థలు, ఇంటెలిజెన్స్, ఈడీ, సీబీఐ మోదీ వెంట ఉన్నాయని, తమ వెంట వాస్తవాలు, ప్రజల ప్రేమ ఉందని, అంతిమంగా విజయం న్యాయానిదే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ తన మనుషులను పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లను మూసివేశారని, అయినా తాము భయపడబోమని స్పష్టం చేశారు. "దేశంలోని ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం రక్షణ ఇస్తుంది. ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ అనుకుంటోంది. మేం దీనిని అడ్డుకుంటాం. మేము చేస్తున్నది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించే పోరాటం" స్పష్టం చేశారు.

**యువతకు ఏడాదిపాటు లక్ష జీతం**

అత్యధిక నిరుద్యోగం భారతదేశంలో ఉన్న సమయంలోనే తెలంగాణలో తమ ప్రభుత్వం కొలువుదీరగానే 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిందని, రానున్న కొద్ది రోజుల్లో మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వనుందని రాహుల్ గాంధీ వెల్లడించారు. "తెలంగాణలో మాట ఇచ్చినట్లే.. జాతీయ స్థాయిలో ఈ మేనిఫెస్టోతో అదే గ్యారంటీ ఇస్తున్నాం. ఈ మేనిఫెస్టో దేశ ప్రజల గొంతుక. లక్షలాదిమంది అభిప్రాయాలు తీసుకుని దీనిని రూపొందించాం. ఐదు గ్యారంటీలతో మేనిఫెస్టో ఉంది. దేశంలో నిరుద్యోగులందరికీ ఏడాదిపాటు లక్ష రూపాయల జీతం వచ్చేలా అప్రెంటిస్ శిక్షణ కోసం అప్రెంటిస్ చట్టాన్ని తేనున్నాం. ఉపాధి హామీ పథకంలో ఉపాధికి గ్యారంటీ ఇచ్చినట్లుగానే ఈ చట్టంతో దేశంలోని ప్రతి యువకుడికి నెలకు రూ.8,500 ఉపకార వేతనంతో ఏడాదిపాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంతోపాటు వైద్య, విద్య రంగంలో శిక్షణ ఇస్తాం" అని వివరించారు. మహిళలు, యువకులు, రైతులకు సంబంధించి మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రధాన హామీని వివరించిన రాహుల్ గాంధీ.. అన్ని వర్గాలకూ మరో ఐదు హామీలు మేనిఫెస్టోలో ఉన్నాయని, పేదలు, మహిళలు, రైతులు, కూలీల జీవితాల్లో ఇది వెలుగులు నింపుతుందని చెప్పారు. కాంగ్రెస్ హామీలు ఇవ్వడమే కాదు. అమలు చేసి చూపుతుందంటూ తెలంగాణ సర్కారును ఉదాహరించారు. పార్టీ మేనిఫెస్టోను విప్లవాత్మకంగా రాహుల్ అభివర్ణించారు. దాని అమలుతో దేశ ముఖ చిత్రమే మారిపోతుందని అభిప్రాయపడ్డారు. నారీ న్యాయ్ చట్టాన్ని తీసుకురానున్నామని, దీని కింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి లక్ష రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. మత్స్యకారుల కోసం డీజిల్ సబ్సిడీతోపాటు సహకార బ్యాంకును ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**దేశవ్యాప్తంగా కుల, ఆర్థిక గణన**

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తరహాలోనే కుల గణన చేపడతామని రాహుల్ ప్రకటించారు. కుల గణన తర్వాత ఆర్థిక గణన చేస్తామని వెల్లడించారు. దేశంలో ఆర్థికపరమైన సర్వే చేసి, దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరి చేతుల్లో ఉందో తేలుస్తామన్నారు. చరిత్రాత్మక, విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటామని సంచలన ప్రకటన చేశారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు హక్కులు అందిస్తామని, అన్ని సంస్థల్లో వారి వాటాను వారికి ఇస్తామని స్పష్టం చేశారు. "దేశ జనాభాలో 50 శాతం బీసీలు. 15 శాతం దళితులు. 8 శాతం ఆదివాసీలు. 15 శాతం మైనారిటీలు. 5 శాతం అగ్ర కుల పేదలు ఉన్నారు. వీరంతా కలిసి 90 శాతం. కానీ, దేశంలోని టాప్–200 కంపెనీ యజమానులుగా, మీడియా అధినేతలుగా ఈ వర్గాల్లో ఎవరూ లేరు. కేంద్ర ప్రభుత్వాన్ని 90 మంది ఐఏఎస్ అధికారులు నడుపుతుంటే.. ఈ వర్గాలకు చెందిన వారు ఏడుగురే. బడ్జెట్లో విడుదల చేస్తున్న ప్రతి వంద రూపాయల్లో ఈ వర్గాలకు ఇచ్చేది ఆరు రూపాయలే. దేశ నిర్ణయాధికారంలో వీరి పాత్ర లేదు. అందుకే, వీరి వాటా తేల్చడానికి కుల, ఆర్థిక గణన చేస్తాం" అని రాహుల్ వెల్లడించారు.

**రుణ మాఫీ చేస్తాం**

కిసాన్ న్యాయ్ కింద రుణమాఫీ చేస్తామని, రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధర లభించేలా చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ ప్రకటించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామన్నారు. "దేశంలో ప్రతి రోజు 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. సంపన్నులకు చెందిన రూ.16 లక్షల కోట్ల రుణాలను ప్రధాని మోదీ మాఫీ చేశారు. రైతులకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు" అని తప్పుబట్టారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని, ఉపాధి హామీతోపాటు రోజు కూలీ రూ.400 దక్కేలా చేస్తామని హామీ ఇచ్చారు.

**పిలిస్తే పలుకుతా.. జీవితాంతం మీ వెంటే..**

తెలంగాణలో చిన్న పిల్లాడు పిలిచినా తక్షణమే వాలిపోతానని, ఇక్కడి ప్రజలతో తనది రాజకీయాలకు అతీతమైన బంధమని రాహుల్ గాంధీ ప్రకటించారు. "నేనిక్కడ రాజకీయ ప్రసంగం చేశాను. కానీ, మీకు, నాకు మధ్య ఉన్నది రాజకీయాలకు అతీతమైన బంధం. కుటుంబ, ఆత్మీయ బంధం. సోనియా గాంధీ మీకు మద్దతు (రాష్ట్రాన్ని) ఇచ్చారు. ఢిల్లీలో నేను కూడా మీ వెంటే ఉంటా. మీ ప్రతినిధిగా స్పందిస్తా. మీరు పిలిస్తే మీ ముందు హాజరవుతా. జీవితాంతం మీ వెంటే ఉంటా'' అని తెలంగాణ ప్రజలకు భరోసా ఇచ్చారు. మీ కలలను సాకారం చేయడానికి కొత్త రాష్ట్రం ఇస్తే.. ఆ కలను కేసీఆర్ ఛిద్రం చేశారని ధ్వజమెత్తారు. దేశానికి మార్గదర్శిలా తెలంగాణ ఉండాలని ఆకాంక్షించారు. 'మేడిన్ చైనా'ను ఏదో ఒక రోజు 'మేడిన్ తెలంగాణ' వెనక్కి నెట్టాలని కోరుకున్నారు. ఉత్పాదక రంగంలో మేడిన్ తెలంగాణ అని నిరూపిస్తే.. యూపీలో కూడా మేడిన్ యూపీ, మేడిన్ రాజస్థాన్ అవుతుందన్నారు. ఇందుకు తాను, మీ ముఖ్యమంత్రి అంతా కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ నేతలు దేశవ్యాప్తంగా విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఒక మతంతో మరో మతానికి కొట్లాట పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో లక్షలాది మంది విద్వేష మార్కెట్‌లో ప్రేమ దుకాణాలు తెరిచారని, ఇక్కడి ప్రజలిచ్చే సందేశం దేశమంతా వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు.

# ఏదంటే అది మాట్లాడితే ఊరుకోం

మొదటి పేజీ తరువాయి...

అంగీ, లాగు ఊడదీసి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా బిడ్డా! కొడుకు, బిడ్డతో కలిసి ఉండేందుకు చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తా" అంటూ రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా, అడవి పందుల్లా పట్టి పీడించారని, పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేశారని ఆరోపించారు. తాము వెంట్రుక కూడా పీకలేమని కేసీఆర్ మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే ఆయన ము.. మీద డ్రాయర్ కూడా ఉండదని అన్నారు. ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని, గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించారో చెప్పాలని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు అడుగుతామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు అడగాలని సవాల్ విసిరారు.

**మా పాలన నచ్చితే 14 సీట్లు ఇవ్వండి..**

తాను, తన మంత్రివర్గం వంద రోజుల పాలనను ప్రజల ముందు పెట్టామని, ఈ వంద రోజుల్లో తాము మంచి పాలన అందించామని భావిస్తే 14 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఒకవేళ తమ పాలన సరిగా లేదని భావిస్తే.. తమకు ఓటేయాలో వద్దో ఆలోచన చేసుకోవాలన్నారు.

తాము నిజాయితీగా, కడుపు కట్టుకుని రోజుకు 18 గంటలు కష్టపడి ఆరు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. భవిష్యత్తులో మంచి పాలన అందించేందుకు ఢిల్లీ నుంచి నిధులు, అనుమతులు తెచ్చుకోవాల్సి ఉందని, అందుకోసం 14 సీట్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియాగాంధీ బిడ్డ రాహుల్‌గాంధీని ప్రధానిని చేసుకోవడానికి 14 సీట్లు ఇవ్వాలన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ముంబయికి వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ ప్రధాని కావాలా? లేక హెలికాప్టర్‌లో తిరుగుతూ, విదేశీ పర్యటనలు చేస్తూ, గంట గంటకూ డ్రెస్సులు మార్చుకుంటూ.. చెప్పిన అబద్ధం చెప్పకుండా జనాన్ని వంచిస్తున్న మోదీ ప్రధాని కావాలా? అని ప్రశ్నించారు. దీనిపై యువత ఆలోచన చేయాలన్నారు. ఏ తుక్కుగూడ గడ్డపైనైతే సోనియాగాంధీ తెలంగాణకు ఆరు గ్యారెంటీలు ఇచ్చి మూడు రంగుల జెండాను రెపరెపలాడించారో.. అదే గడ్డపైనుంచి రాహుల్‌గాంధీ ఐదు గ్యారెంటీలను జాతికి అంకితం చేశారని రేవంత్ పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తల పునాదులు బలంగా ఉండాలని, రాష్ట్రం నలుమూలలా లక్షలాది మంది కార్యకర్తలు సైనికులై కొట్లాడినప్పుడే పార్టీ నిలబడుతుందని అన్నారు. కార్యకర్తల శ్రమ, త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. గుజరాత్ మోడల్‌పై వైబ్రెంట్ తెలగాణ ఆధిపత్యం చూపించి దేశాన్ని అభివృద్ధి పథం వైపునకు నడిపిస్తుందని చెప్పారు.

# మండలాధ్యక్షులపై అవిశ్వాసం సబబే

మొదటి పేజీ తరువాయి...

పేర్కొంటూ ఎంపీటీసీ సభ్యులు స్థానిక సంగారెడ్డి ఆర్డీవోకు లేఖ ఇచ్చారు. అవిశ్వాస తీర్మానంపెట్టడానికి వీలుగా సమావేశం నిర్వహించాలని కోరారు.ఆ మేరకు ఆర్డీవో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మండలాధ్యక్షునికి అవిశ్వాస నోటీసు జారీచేశారు. ఈ నోటీసులు చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఎంపీపీ రవీందర్ గౌడ్‌తో పాటు, అదే తరహాలోనే నోటీసులు అందుకున్న మరికొందరు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లను ఈ ఏడాది మార్చి 12న సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ రవీందర్ గౌడ్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ అప్పీల్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే జస్టిస్, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సీ రఘు వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్ కింద అవిశ్వాస ప్రక్రియ చేపట్టి అంతకుముందున్న పాతచట్టమైన ఏపీ పంచాయతీరాజ్ యాక్ట్ రూల్స్ ప్రకారం నోటీసు ఇవ్వడం చెల్లదని తెలిపారు. పాత రూల్స్ చెల్లవని పేర్కొన్నారు. కాంపిటెంట్ అథారిటీగా ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ నోటీసులు ఇవ్వాల్సి ఉండగా ఆర్డీవో జారీచేయడం చెల్లదని వాదించారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపిస్తూ.. సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో వీరంతా రెవెన్యూ విభాగానికి చెందిన ఒకే ర్యాంకు అధికారులని పేర్కొన్నారు. అందువల్ల ఆర్డీవో సైతం కాంపిటెంట్ అథారిటీ కిందకే వస్తారని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఏపీ పంచాయతీరాజ్ యాక్ట్ –1994ను తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్ 2018తో రీప్లేస్ చేశారని, కొత్త చట్టంలోని సెక్షన్ 295లో సేవింగ్ క్లాజ్ ఉందని స్పష్టం చేసింది. దాని ప్రకారం పాత చట్టం ప్రకారం చేసిన ఏదైనా అపాయింట్‌మెంట్, నోటిఫికేషన్, ఆర్డర్, స్కీం, రూల్, ఫారం, నోటీసు, బైలా కొనసాగుతాయని పేర్కొంది. కొత్త చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మాన రూల్స్ జారీచేయకపోయినా పాత రూల్స్ ప్రకారం కాంపిటెంట్ అథారిటీ నోటీసులు ఇవ్వవచ్చని స్పష్టం చేసింది. అయినా కొత్తగా తీసుకొచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్ట ప్రకారం కొత్త రూల్స్ ఎందుకు జారీచేయడం లేదని ప్రశ్నించింది.

## సీఎం గుంపు మేస్త్రీ..

# ప్రధాని తాపీ మేస్త్రీ

మొదటి పేజీ తరువాయి...

పడుతున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ రాకముందే జీవో తీసుకురావాలని తాము అడిగినా కాంగ్రెస్ నేతలు తప్పించుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామంటే.. తాము అడ్డుకోబోమని స్పష్టం చేశారు.

**ఇది కాలం తెచ్చిన కరువు కాదు**

తాము అధికారంలో ఉన్నప్పుడు ఎండాకాలంలోనూ మేడిగడ్డ నుంచి సుందిళ్ల, ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోశామని కేటీఆర్ గుర్తు చేశారు. నాలుగు నెలల్లోనే పరిస్థితి తారుమారైందని, ప్రస్తుతం పంటలు ఎండే పరిస్థితి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెసోళ్లు కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారు. ఆయనపై కోపంతో పంటలకు నీళ్లివ్వట్లేదు. పంటలు ఎండితే కొనాల్సిన అవసరం ఉండదు..బోనస్ అసలే ఉండదు.. అందుకే కక్ష గట్టి కాళేశ్వరం కొట్టుకుపోయిం దని దిక్కుమాలిన ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు ఒర్రితే యూట్యూబ్‌లో చిల్లరగాళ్లు కూడా ఒర్రుతున్నారు. వాళ్ల మాటలు నమ్మవద్దు" అని సూచించారు. 2లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, రూ.500 బోనస్, 24 గంటల కరెంట్ అందుకున్న రైతులు కాంగ్రెసకే ఓటేయాలని, మిగిలిన వాళ్లు కచ్చితంగా బీఆర్ఎసకు ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు. ఎంపీ ఎన్నికల్లోనైనా మేల్కోకపోతే, మర్లపడకపోతే రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన కాగితాలు ఇస్తూ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకోవడానికి సిగ్గు లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు రూ.500 బోనస్, మహాలక్ష్మి కింద రూ.2500 ఆడబిడ్డలకు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీపై బీజేపీ నేత ఈటల మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మండిపడ్డారు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు మళ్లీ జరుగుతున్నాయని, వారి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే దీక్షలు చేపడుతామన్నారు.

**ఫిరాయింపులను ప్రోత్సహించిందే కాంగ్రెస్**

పార్టీ ఫిరాయింపులను మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీయే ప్రోత్సహించిందని కేటీఆర్ అన్నారు. ఆ పార్టీ నేతలు చెప్పేదొకటి.. చేసేదొకటి అని విమర్శించారు. రాజీనామా చేయకుండా పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటేయాలని, ఇదే అంశంపై తన మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుందని 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. కాగా, మల్కాజ్‌గిరి, చేవెళ్ల పార్లమెంటు స్థానాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 14 మంది ఎన్నికల సమన్వయకర్తల్ని బీఆర్ఎస్ నియమించింది.

# కాంగ్రెస్ మాటలు ఉత్తి మాటలు ఆయే..

## - విజయవంతమైన రైతు నిరసన దీక్ష..

**- పెద్ద ఎత్తున హాజరైన నియోజకవర్గ రైతన్నలు, ప్రజాప్రతినిధులు..**

**- ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత...**

**- రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...**


**- కాంగ్రెస్ బోనస్.. ఒక బోగస్... - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**



ఏప్రిల్ 06,నర్సంపేట. ప్రజాకలం కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన అన్నారు.. ప్రజా పాలన అంటే ఉన్నవాటిని అడ్డుకోవడమేనా? కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని కచ్చితంగా నెరవేర్చాలి లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నో నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని నర్సంపేటలో నిర్వహించిన రైతు దీక్ష లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలు గెలిపించిన ప్రాంతం శస్యశ్యామలంగా ఉండాలని మనం ఉంటే, ఎవడు ఎక్కడపోతే మనకేంటి అనే భావనలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. బోనస్ పేరు చెప్పి రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన కదా.. ప్రజా పాలన అంటే ఉన్నవాటిని అడ్డుకోవడమేఅని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో (అభయహస్తం) పేజీ నెంబర్ 8లో చాలా స్పష్టంగా ఉంది. వరి పంట క్వింటాల్ కి 500 బోనస్, మొక్కజొన్న పంట క్వింటాల్ కి 330 బోనస్ లతో పాటు ఇతర పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పింది. చెప్పినట్టుగా బోనస్ డబ్బులు కచ్చితంగా రైతుల ఖాతాల్లో వెయ్యాలి, లేకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు ఊర్లో అడుగుపెట్టనివ్వరు జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వపు మాటలపై నమ్మకం లేక, వారిపై విశ్వాసం కోల్పోయి నేడు నియోజకవర్గంలో 40వేల ఎకరాలలో రైతులు పంటలు వేయకుండా కాళీగా ఉంచారు.దీని కారణంగా నియోజకవర్గంలో అధిక మొత్తంలో దిగుబడి నష్టపోయింది. కేసీఆర్ చొరవతో రామప్ప – పాకాల, రంగాయ చెరువు ప్రాజెక్టుల ద్వారా గతంలో ఈ ఉగాది పండుగ సమయానికి నియోజకవర్గంలో 292 చెరువులకు మత్తడి పోయించిన దమ్మున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈనాడు ఒక్క చెరువైన మత్తడి పోస్తుందా రైతన్నలు గమనించాలే... ఈ నియోజకవర్గంలో సాగునీరు గూర్చి, ప్రాజెక్టుల గూర్చి, 39 కిలోమీటర్ల మేర నీటిని నిల్వ ఉంటే చెక్ డ్యాంలపై, 292 చెరువులను నింపడానికి అవసరమయ్యే ఓ టి లు ఎక్కడ ఉన్నాయో అని స్థానిక ఎమ్మెల్యేకు గాని, జిల్లా మంత్రులకు గాని తెలుసా? నీటి నిల్వలపై, ఏ కాలంలో ఏ పంట వేయాలి, ఎకరాకు ఎన్ని నీళ్లు కావాలని ఒక్కనాడైన అధికారులతో సమీక్ష జరిగిందా? డీ బి ఏం 38, 40, 48 కాలువల కింద క్రాస్ రెగ్యులేటర్లు కట్టించింది ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ ఎండకాలంలో డీ బి ఏం 38 కాలువ ద్వారా 900 క్యూసెక్ ల నీరు ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే, ఇప్పుడు 400 క్యూసెక్ ల నీటిని మాత్రమే ఇచ్చింది ఈ ప్రభుత్వం. డీ బి ఏం 40 కెపాసిటీ 500 క్యూసెక్కుల ఐతే ఈ ఎండాకాలంలో 270 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసింది.డీ బి ఏం 48 కెపాసిటీ 950 క్యూసెక్కులు అయితే 450 క్యూసెక్కుల నీటికంటే ఎక్కువ ఈ 3 నెలలలో ఎప్పుడు లేదు.దీనికి కారణం ఇక్కడి అసమర్థ శాసనసభ్యులు అని అన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో 100 శాతం ఎండాకాల పంట పండించినం. కానీ కాంగ్రెస్ పాలనలో 70 శాతం మాత్రమే ఎందుకు వచ్చిందో ప్రజలు ఒకసారి పునరాలోచించాలి.వరంగల్ ఈస్ట్ ప్రాంత రైతులు ఈ ప్రాంత భౌగోళిక మార్పుల దృష్ట్యా ఎండాకాలం పంట లేటుగా వేస్తారు. అంటే పంట చేతికి రావడానికి ఇంకా 1 నెల సమయం పడుతుంది. అప్పటివరకు కాలువల ద్వారా నీళు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఒక్కొక్క చెక్ డ్యామ్ ద్వారా 400 నుంచి 500 ఎకరాలకు నీరు ఇచ్చే 13 చెక్ డ్యామ్ లు కట్టించాను.. దీని వల్ల రైతులు ఇబ్బంది లేకుండా రైతులకు 2 పంటలకు 100 శాతం నీరు అందిచాము.దేశంలోనే లేని ప్రాజెక్టు, కొత్తగా మొట్టమొదటిసారిగా నర్సంపేట నియోజకవర్గంలోని రైతులకు పైలెట్ ప్రాజెక్ట్ కింద రూ. 75 కోట్ల నిధులతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ తో పైలెట్ ప్రాజెక్టు తీసుకువచ్చాము. వాటికోసం రైతులు 5 నెలల క్రితం డి డి లు కడితే వాటిని తిరిగి వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ శాఖ రైతుల్ని ఇబ్బందులకి గురి చేస్తుంది. దొంగ



ప్రాజెక్టు అంటిరి, దొంగ జీవోలు అంటిరి, చీటింగ్ అంటిరి, నాపై కేసులు పెడితిరి, ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు కదా, దమ్మొంటే సమీక్ష జరిపించండి అన్నారు.నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నర్సంపేట నియోజకవర్గానికి కొత్తగా 14 సబ్ స్టేషన్ల కట్టించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చాము. అంతేకాక కొత్తగా కొండాపూర్ లో, గురిజాలలో, నర్సంపేట పట్టణం ద్వారాకపేటలో సబ్ స్టేషన్లకు మంజూరు ఇప్పించి, టెండర్లు కుడా పూర్తిచేసుకుని ఎన్నికల కోడ్ కారణంతో ఆగిపోగా ఇప్పటివరకు వాటి గూర్చి మాట్లాడే దిక్కు లేదు. కరెంట్ కోత ప్రారంభమైంది, ప్రజలు గమనించాలి.కౌలురైతును ఆదుకోవాలి, 2 లక్షల ఋణమాఫీ ఏమైంది?.. రైతుబందు డబుల్ అన్నావు. ఇప్పుడు అవన్నీ ఏమైనయి.ఇది కేవలం రైతు దీక్ష కాబట్టి రైతుల సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఇంకా ముందు ముందు ఇలాంటి నిరసన దీక్షలు చాలా ఉంటాయి కాబట్టి బీఆర్ఎస్ శ్రేణులు ఎప్పటికి సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నానుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్, ఒ డి సి యం స్ చైర్మన్, జడ్పి ఫ్లోర్ లీడర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, పి ఏ సి ఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచ్ లు, ఆర్ ఎస్ ఎస్ డైరెక్టర్లు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి



మెట్ పల్లి, ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్ పల్లి లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నృత్య కేళి కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం తెలంగాణ మొదటి పాత్రికేయుడు న్యూస్ రీడర్ స్వర్గీయ శాంతి స్వరూప్ అకాల మరణం ఎంతో బాధాకరమని ఆయన ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.లలిత కళా సమితి అధ్యక్షులు మట్టెల గంగాధర్ మాట్లాడుతూ ఆదివారం ఎస్ఆర్ఎస్పీ గార్డెన్ లో శాస్త్రీయ జానపద నృత్యాలు కళా నాట్య విన్యాసాలు ఉంటాయని కార్యక్రమాన్ని కళాకారులు కళాభిమానులు, కళా పోషకులు వచ్చి వీక్షించాలని కోరారు. అలాగే సన్మాన కార్యక్రమం ఉంటుంది సన్మాన గ్రహీతలు తిరుకోవెల లక్ష్మణ స్వామి ప్రముఖ కళాకారులు అలాగే సినీ నటులు గోధురి మురళి వారికి సన్మానం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ గ్రామీణ ప్రజలు వచ్చి తిలకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మట్టెల గంగాధర్, నవీన్ కుమార్ ,కోటగిరి చైతన్య ,మర్రి భాస్కర్, శివానందం పాల్గొన్నారు.

## ధ్వంసం అవుతున్న రోడ్లు..లారీలను అడ్డుకున్న గ్రామస్థులు



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని రాఘవ పూర్ రైల్వే స్టేషన్ కు గోదావరిఖని మైనింగ్ నుండి బొగ్గును లారీల ద్వారా తరలిస్తుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని,వెంటనే రవాణాను నిలిపివేయాలని అందుగులాపల్లి గ్రామస్తులు లారీ లను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నిత్యం ఇదే దారి గుండా రైతులు పంట పొలాలకు వెళ్తారని, పలుమార్లు ప్రమాదాలు జరిగి గాయాలు అయినట్లు తెలిపారు.కారే శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసారు.ఆందోళనలో గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వినోద్ రెడ్డి చేయూత



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం ప్రతినిధి) బాధిత కుటుంబానికి అండగా నిలిచిన యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన ఉదారత చాటుకున్నారు.పెద్దపల్లి పట్టణంలోని పోచమ్మ వీధిలో ఉంటున్న అబ్దుల్ షకీల్ భార్య సంజీత బేగం విద్యుత్ షాక్ గురికావడం వల్ల రక్తం సరఫరా లేక అవయవాలన్నీ సచ్చు బడిపోయాయి.దీంతో ఆమె సంవత్సరం కాలంగా మంచానికి పరిమితం అయింది.పేద కుటుంబానికి చెందిన భార్యకు వైద్య సేవల కోసం అప్పులు చేయాల్సి వచ్చింది.దీంతో కుటుంబం గడవడమే కష్టంగా ఉంది.తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న విజ్ఞన్న యువ సేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి అధ్వర్యంలో 50 కిలోల బియ్యం,నగదు శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెహరాజ్,బొడ్డుపల్లి శ్రీనివాస్,హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ చందు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



ఎండపల్లి : ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి టీచర్ లింగంపల్లి చందు ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గుల్లకోట లో టీచర్ చందు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి గుల్లకోట ఎంపీటీసీ గొల్లపెల్లి శ్రీజ-మల్లేశం బిసిగొని సత్యం పొన్నం లక్ష్మణ్ ధ్యావ మహిపాల్ రెడ్డి భూసారపు భూమయ్య జక్కుల స్వామి గోనె సురేష్ జంగిలి లక్ష్మణ్ గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్ రమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మారేడుపల్లి లో బొల్లం లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి : ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామం లో బొల్లం లచ్చయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు మారేడుపల్లిలో బొల్లం లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రాగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి నాయకులు బాలసాని మల్లేశం లింగారెడ్డి సురేష్ అనిల్ రెడ్డి సోమిశెట్టి రమేష్ గాజుల విజయ్ గాజుల లక్ష్మణ్ గెల్లు శ్రీనివాస్ సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వడ్డెరలను ఎస్టీల్లో చేర్చాలి



మెట్ పల్లి, ఏప్రిల్ 6, (ప్రజాకలం ప్రతినిధి) : వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ వడ్డెరలను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి వినతి పత్రం అందించారు. ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఒడ్డెరల శనివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆయన వినతిపత్రం అందించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార బహిరంగ సభల్లో రాహుల్ గాంధీ వడ్డెరలను ఎస్టీలో చేరుస్తామని ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులాన్ని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ విషయంపైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఒకే రోజు 119 నియోజకవర్గాల ఎమ్మెల్యే, మంత్రులకు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై BRS, BJP పార్టీ ఎమ్మెల్యేలు అందరూ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కొరకై మమ్మల్ని నమ్మించి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రంలో ఉన్న వడ్డెరులకు అండగా నిలిచి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకై కృషి చేయవలసిందిగా వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ముద్ర సంఘం మండల అధ్యక్షుడు ద్యరంగుల గంగాధర్, ఉపాధ్యక్షుడు బోదాసు గంగారం, గోదూరు గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లపు నగేష్ ,సంపంగి లక్ష్మయ్య, రాజేందర్, దండుగుల సాయిలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రజల ఆశీస్సులతో ఎదిగిన బీజేపీ


- సిద్ధాంతమే కార్యకర్తల ఊపిరి
- వాజపాయి,అద్వాని మార్గదర్శకులు
- కమలం జెండా ఆవిష్కరించిన గుజ్జుల



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) దేశప్రజల ఆశీస్సులతోనే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదిగిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గుజ్జుల క్యాంపు కార్యాలయంలో కమలం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం,దేశం కోసం,ధర్మం కోసం బీజేపీ కార్యకర్తలు ప్రాణత్యాగానికి కూడా వెనకాడబోరని అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాంటి విశిష్ట గుణ సమపద కలిగిన కార్యకర్తలు కేవలం బీజేపీలోని కనిపిస్తారన్నారు.పార్టీని అగ్ర శిఖరాలకు చేర్చిన అటల్ బిహారీ వాజ్ పాయి,లాల్ కృష్ణ అద్వానీ,శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రేరణతో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు.అందుకే 135 యేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి 1996,1998,1999,2014,2019లో అధికారాన్ని అప్పగించారని తెలిపారు. అంతేకాదు మరోసారి అఖండ విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడో టర్మ్ లో సంచలనాత్మక నిర్ణయాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. ఈ దెబ్బతో దేశ వ్యతిరేకుల భరతం పట్టడం ఖాయమని జోస్యం చెప్పారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా 400 స్థానాలను సాధిస్తుందన్న గుజ్జుల,వాటిల్లో పెద్దపల్లి పార్లమెంటు పేరు సైతం ఉంటుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాసును గెలిపించడం కోరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ ఆవిర్భావ వేడుకల్లో సీనియర్ నాయకులు మీసా అర్జున్ రావు,ఠాగూర్ రాంసింగ్,ఆది కేశవరావు,పిన్నింటి రాజు,కొంతం శ్రీనివాసరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస రావు,పర్స సమ్మయ్య,పల్లె సదానందం,జంగ చక్రధర్ రెడ్డి,అక్కెపల్లి క్రాంతి,ఎండీ.ఫహీముద్దీన్,తుడి రవీందర్, చాతరాజు రమేష్,మోర మనోహర్,మెరుగు రవీందర్,కొమిరిశెట్టి రమేష్,తూముల మల్లారెడ్డి,మంతెన కృష్ణ,రేడపాక కృష్ణ,గర్రెపల్లి నారాయణస్వామి,మొండెద్దుల జగన్,ఎల్లంకి రాజేందర్,చుంచు సంపత్,శ్రీనివాసమూర్తి, వడక్కపూర్ ఆనంద్,వద్నాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఉచిత హామీలను ప్రజలు నమ్మరు

## కాంగ్రెస్ కు ఓటమి తప్పదు - బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాంగ్రెస్ ఉచిత హామీలను ప్రజలు నమ్మరని,ఆ పార్టీని ప్రజలు పట్టించుకోవడం మరిచి పోయారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఎద్దేవా చేశారు.శనివారం గుజ్జులను బీజేపీ పార్లమెంటు అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటులో గోమాస శ్రీనివాస్ గెలుపు ఖాయమయ్యిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకి ఘోర ఓటమి తప్పదని ధీమా వ్యక్తం చేశారు.దేశంలో ఆ పార్టీ విశ్వసనీయ కోల్పోయిందని అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన హామీలను ప్రజలు నమ్మడంలేదని చురకలంటించారు.అనంతరం బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ ప్రజల నుంచి వస్తున్న స్పందన అపూర్వమని,దేశం కోసం కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయబోతున్నట్లు ఓటర్లు స్వచ్ఛందంగా ప్రకటించడం గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు.మోదీ పరిపాలన దక్షత,చరిష్మాతో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో బీజేపీ జెండా ఎగురవేయనున్నామని అన్నారు.తాను బీజేపీ పార్టీలోకి కొత్తగా వచ్చినప్పటికీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు తనను అక్కున చేర్చుకుంటున్నారని,వారి ప్రేమను మరిచిపోలేనని శ్రీనివాస్ ఉద్విగ్నంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీస అర్జున్ రావు,నాయకులు అధికేశవరావు,పిన్నింటి రాజు, నారాయణస్వామి,ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం,చాతరాజు రమేష్,పర్స సమ్మయ్య,చక్రధర్ రెడ్డి,అక్కెపల్లి క్రాంతి కుమార్,ఎండీ ఫహీం,భూషనవేణి శ్రీనివాస్,పుట్ట రవి,ఎల్లంకి రాజన్న,మనోహర్, రమేష్,శ్రీనివాస్ మూర్తి,ఆనంద్,మంథని కృష్ణ,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను మరిచిన కాంగ్రెస్

## రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాట - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,ఏప్రిల్06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు.సాగునీరు అందక,కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో పెద్దపల్లి జిల్లాలోఎండిన పంటలకు ఎకరానికి 25 వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అద్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రైతు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా,రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నారని మండి పడ్డారు.ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో రాష్ట్రంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని,వరి,మక్కలకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని,రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని,రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు.ఈ నేపథ్యంలో ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో బీఆర్ఎస్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.ఈ దీక్ష కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మెన్ రఘు వీర్ సింగ్,ఎంపీపీ లు బండారి స్రవంతి - శ్రీనివాస్,నూనెటి సంపత్,జడ్పీటీసీ లు గంట రాములు,మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి,పురం ప్రేమ్ చందర్ రావు, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,పీఏసీఎస్ చైర్మెన్ జూపల్లి సందీప్ రావు,మహిళా నాయకురాలు దాసరి ఉష,మున్సిపల్ కౌన్సిలర్ లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడి రక్తదానం



మెట్ పల్లి, ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి) : పట్టణానికి చెందిన గర్భిణీ మహిళకు అత్యవసరంగా బ్లడ్ అత్యవసరం కాగా శ్రీ విజయ కృష్ణ ఫిజియో థెరపీ మెట్టుపల్లి వైద్యులు విజయ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు లో రక్త దానం చేసారు. ఇప్పటికి 6సార్లు రక్త దానం చేసారు ఆయనను డాక్టర్ మహమ్మద్ అజారోద్దిన్, కెరీర్ కంప్యూటర్ అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ యాసిన్ అభినందించారు.

## కప్పరావుపేట మరియు శాఖాపూర్ గ్రామాలలో ఉచిత గాలికుంటు టీకాలు



ఎండపల్లి : ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని కప్పరావుపేట మరియు శాఖాపూర్ గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది కప్పరావుపేట గ్రామంలో 36 ఆవులు మరియు ఎడ్లకు 48 గేదెలకు టీకాలు వేయడం జరిగింది అలాగే శాఖాపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు 62 ఆవులు మరియు ఎడ్లకు 43 గేదెలకు పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ నాగరాజు కె కుమార్ ఏ రామ్ కుమార్ జి నవీన్ కె నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి లు పాల్గొన్నారని పశు వైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

## దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ

- భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ అని,భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.మంథని పట్టణ కేంద్రంతోపాటు పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ జండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం,ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అని,దేశంలో 2 సీట్ల నుండి 303 సీట్లతో ఎదిగి మూడోసారి ఘన విజయంసాధిస్తుందని,ఎలాంటి అవినీతి,అక్రమాలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ,దేశ అభివృద్ధి,ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ కే అధికారం కట్ట బెట్టుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మధిర 2 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో న్యాయ చైతన్య సదస్సు




మధిర ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి )మధిర ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం 2 ఆవరణలో వరల్డ్ హెల్త్ డే మరియు న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమంలో జరిగినది. ఈ యొక్క కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా స్థానిక కోర్ట్ జడ్జ్ టీ కార్తిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు మరియు స్థానిక వైద్యులు డాక్టర్ పృథ్వి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ వెంకట్ లాల్ సిడిపిఓ పల్లె దవాఖాన వైద్యులు కుమారి జాహ్నవి వైద్య సిబ్బంది సీనియర్ ఏఎన్ఎం విజయ కుమారి అంగన్వాడి సూపర్వైజ ఆయుష్ సిబ్బంది శ్రీనివాస కందులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఫైనల్ ర్యాంకింగ్ లో మధిర కు చెందిన కొండూరు చరణ్ శ్రీవాత్సవ్ కి ఆల్ ఇండియా 58 ర్యాంక్



మధిర ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి ) ఖమ్మం జిల్లా మధిర కు చెందిన కొండూరు చరణ్ శ్రీవాత్సవ్ ఇటీవల విడుదల అయిన ఎన్డీఏ ఫైనల్ ర్యాంకింగ్ లో 58 ర్యాంక్ సాధించడం జరిగింది. శ్రీవాత్సవ్ తల్లిదండ్రులు కొండూరు యలమందరావు మరియు సుజాత ఇరువురూ ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు.ఎన్డీఏ లో జాయినింగ్ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎంపిక ప్రక్రియలో యూపీఎస్సీ డబల్ ఆర్ ఐ టి టి ఈ ఎన్ టెస్ట్ లో అర్హత సాధించి ఇండియా లో అత్యంత కష్ట తరంగా భావించే ఎస్ ఎస్ బి ఐ ఎన్ టి ఈ ఆర్.వి ఐ డబ్ల్యు ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. తదుపరి డిఫెన్స్ నేషనల్ రేంజ్ హాస్పటల్ లో వివిధ రకాల మెడికల్ టెస్టుల్లో ఫిట్ అవ్వాల్సి ఉంటుంది. ఎన్ డి ఏ కి ఎంపిక అయిన శ్రీవాత్సవ్ స్టడీ మరియు ట్రైనింగ్ తర్వాత త్రివిధ దళాలలో అధికారి గా నియమింపబడతారు. ఈ సందర్భంగా మధిర కు చెందిన ప్రముఖులు అభినందనలు తెలియజేశారు

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మధిర ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి) రంజాన్ మాసంలో ఉపవాసా దీక్షలు



ఆచరించే ముస్లిం సోదరులకు దెందుకూరు గ్రామ మాజీ సర్పంచ్ కోట విజయశాంతి సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ దంపతులు ఆధ్వర్యంలో దెందుకూరు లోని మసీద్ వద్ద ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ముస్లింల పవిత్ర గ్రంధమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంధాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళ్లు కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఆశలకు, కోర్కెలకు కళ్లెం వేస్తారు. ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారు. మంచి పనులు, దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని చెప్పవచ్చు. రంజాన్ నెలలో ఓ వైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమవుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు కోట కిరణ్ పమ్మిడి కృష్ణ షేక్ హుస్సేన్ పమ్మిడి సూరయ్య చుంచు శ్రీహరి మరియు కెవికె యూత్ తదితరులు పాల్గొన్నారు.

## దాచాపురంలో చలివేంద్రం ప్రారంభం




వైరా ఏప్రిల్ 6 (ప్రజాకలం న్యూస్) పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ రహీం, గ్రామ పెద్ద కురాకుల వెంకయ్య చేతుల మీదుగా దాచాపురం గ్రామంలో చలివేంద్రం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటుంది అనే ఉద్దేశంతో చలివేంద్రం గ్రామం పెద్దల సహకారంతో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భూక్య కిషన్ నాయక్ భౌతికని నివాళులర్పించిన సిపిఐ నాయకులు



పాలేరు ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని లాల్ సింగ్ తండా.గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు కామ్రేడ్ భూక్య కిషన్ నాయక్ అనారోగ్య కారణాలతో మరణించినారు శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, వారి భౌతికాయానికి ఘన నివాళులర్పించారు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ వారి మరణం పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ . బానోత్ జగన్ నాయక్ మాలోత్ రామ్మూర్తి నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగ చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, భూక్య మంగీలాల్ నాయక్ సంఘ భక్తుల దేవేందర్ రెడ్డి భూక్య ప్రసాద్ భూక్య ప్రశాంత్ జిల్లా లాలు, జిల్లా సైదులు, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## "జన"మంతా జాతరకు...!

**- పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు**
**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి**

పాలేరు ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్) : ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, జనం భారీగా తరలి వెళ్లారు. నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని, ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి... క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.




## విద్యార్థులకు హీట్ స్ట్రోక్ వడదెబ్బపై

# ఆరోగ్య అవగాహన

మధిర ఏప్రిల్ 6 ( ప్రజా కలం ప్రతినిధి ) మాటూరుపేట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో మాటూరు హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీహరి అధ్యక్షతన హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు విద్యార్థులకు వడదెబ్బ ఓ ఆర్ ఎస్ పై ఆరోగ్య అవగాహన సమావేశం నిర్వహించినారు. ముఖ్యంగా ఎండ వేడిమి 40 డిగ్రీలుదాటుతుంది.మన శరీర ఉష్ణోగ్రత 37 పైన ఉంటే జ్వరంగా భావిస్తాం.మన శరీరం జీవక్రియలు, వేడిని సమతులంగా ఉంచడంలో మంచి నీరు చాలా అవసరం. ముఖ్యంగా చెమట రూపంలో లవణాలు ఎక్కువగా పోవడం వల్ల నిస్సత్తువ, నీరసం, కళ్ళు తిరగడం, నాలుక తడి ఆరిపోవడం, జ్వరం,తలనొప్పి, వాంతులు, శరీరం చెమట పట్టకపోవడం, బీపీ తక్కువైపోవడం ఎవరికైనా సంభవించిన వెంటనే వారిని కూలర్ వద్దకు చేర్చి, తడిగుడ్డతో ఒళ్లంతాచూడవలెను. వారు తాగగలిగి ఉంటే ఓఆర్ఎస్ పౌడర్ ఒక స్పూన్ ఒక గ్లాసు నీటిలో వేసి వారికి నెమ్మదిగా కొంచెం కొంచెం తపించవలెను. తాగలేని పరిస్థితిలో ఉంటే వెంటనే హాస్పిటల్ కి తరలించవలెను. విద్యార్థులు ఎండవేడిమికి బయటతిరగరాదు,గేమ్స్ ఆడరాదు, సైకిల్ తొక్క కూడదు. మన శరీరం ను డిటాక్సిఫికేషన్ మన శరీరంలోవిష పదార్థాలను, వేడిని తగ్గించుట చేసుకోవలెను.





ముఖ్యంగా ఈ ఎండాకాలంలో విద్యార్థులు ప్రతి రెండు గంటలకి ఒక సారి మంచినీళ్లు తాగవలెనుఇంట్లో తయారు చేసుకున్న నిమ్మకాయ నీళ్లు,మజ్జిగ, ఓ ఆర్ ఎస్ కొబ్బరి బొండం, పుచ్చకాయ, తాటి ముంజలు, చెరుకు రసం, పండరసాలు విరివిగా తీసుకోవాలనిఆరోగ్య అవగాహన కల్పించారు.విద్యార్థులు సాఫ్ట్ డ్రింక్స్ తాగటం వల్ల జీర్ణశక్తి మందగించి తద్వారా ఊబకాయం,అధిక బరువు, థైరాయిడ్,షుగర్ జబ్బులు వచ్చే అవకాశం ఉంది కావున వాటికి దూరంగా ఉండాలి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కృష్ణ, రమాదేవి, ఆశా కార్యకర్త లక్ష్మీ పాల్గొన్నారు

## జీళ్ళచెరువు లో చలివేంద్రంను ఏర్పాటు చేసిన అంజన్న..

**- ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న..**
**- వేసవికాలం దాహం తీర్చే కార్యక్రమం చేసిన పెండ్ర అంజయ్య ను అభినందించిన గ్రామస్థులు..**



పాలేరు ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని శనివారం జీళ్ళ చెరువు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో "పెండ్ర గోపాల్" చేయూత ట్రస్ట్ సౌజన్యంతో సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న ప్రారంభించారు.. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రోజురోజుకు మండుతున్న ఎండలకు ప్రజల అవసరాలను గుర్తించి, ప్రజల కోసం వేసవికాలం దాహం తీర్చే కార్యక్రమం చేసిన పెండ్ర అంజయ్య ను అభినందిస్తున్నట్లు తెలిపారు. పెండ్ర అంజయ్య గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని, గ్రామస్థులనుంచి అభినందనలు పొందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పార్టీ నాయకులు కూడా ప్రజల్లోకి వెళ్ళాలని, ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని తద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో హాజరైనా కత్తి శ్యామ్, మొక్క రాము, అంబాల లక్ష్మినారాయణ, ముద్రబోయిన సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దంతాల శ్రీనివాస్, గోపగాని వీరబాబు, అంబాల రామనాథం, మాజీ వార్డు సభ్యుడు ఐతగాని రంగయ్య, బాలబోయిన శ్రీనివాస్, తమ్మరబోయిన లక్ష్మయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బెజవాడ శ్రీకాంత్, గోపగాని ముత్తేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, ఐతగాని నర్సింహారావు, వల్లెపు గోపాల్, పెండ్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, పెండ్ర వెంకన్న, ఉపేందర్, గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, రిక్కి, బక్కయ్య, గురువులు తదితరులు హాజరయ్యారు.

## ఇంటి నిర్మాణం కొరకు తీసిన గుంతలో పడి

# రెండు దుక్కిటేడ్లు మృతి

**ఇంటి యజమాని నిర్లక్ష్యంతో నోరులేని దూకేటేడ్లు మృతి**
**బోరున విలిపించిన దుక్కిటేడ్ల యజమాని**

ఏప్రిల్ 06, ఖానాపూర్ మండలం ప్రజాకలం ప్రతినిది వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో విషాదం ఓ ఇంటి యజమాని నిర్లక్ష్యం, ఆ రైతు కుటుంబంలో తీరని విషాదన్ని నింపింది, వివరాల్లోకి వెళితే అశోక్ నగర్ గ్రామానికి చెందిన బూసబోయిన కుమారస్వామి రైతుకు రెండు దుక్కిటెడ్లతో వ్యవసాయ పనులకు బాడీగేలు (కిరాయాలకు )వెళుతు వచ్చిన పైకంతో తమ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుతున్నాడు, రోజు మాదిరిగానే గ్రామ శివారులోకి మేతకు వెళ్లి వస్తుంటాయి, ఇదే క్రమంలో నిన్న అనగా శుక్రవారం రోజున మేతకు వెళ్లిన దుక్కిటెడ్లు రాత్రయిన ఇంటికి చేరుకొక పోవటంతో బాధిత రైతు గ్రామంలో ప్రతి చోట వెతికిన ఫలితం లేక పోవటంతో చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతకటం మొదలు పెట్టాడు, ఈ క్రమంలో ఇదే ఇదే గ్రామానికి చెందిన ఓర్సు జంపయ్య నూతన ఇంటి నిర్మాణానికి గత కొన్ని నెలల క్రితం తీసిన పిల్లర్ రంద్రాలు నిరుపయోగంగా వదిలేసినాడు అటువైపు మేతకు వెళ్లిన దుక్కి డెడ్లు 1,70,000/- విలువగల రెండు దుక్కిటెడ్లు మృతి చెంది దుర్వాసన వెదజళ్ళటంతో గమనించిన చుట్టు ప్రక్కల వారు బాధిత రైతుకు సమాచారం అందించగా సదరు రైతు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలపిస్తుండటంతో చూపారులు సైతం కంట తడి పెట్టారు,అనంతరం జేసీబీ సహాయంతో భారీ ఎడ్లను బయటకు తీసి గ్రామ పొలిమేరలొఖననం చేశారు, రైతు రోదిస్తూ నాకుటుంబానికి పోషణ ఆధారం ఆ దుక్కి డెడ్ల తననుప్రభుత్వమేఆదుకోవాలనిగ్రామస్తులు వేడుకొన్నాడు.







## తుక్కుగుడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




వైరా ఏప్రిల్ 6 (ప్రజాకలం న్యూస్)వైరా మండలం నుండి తుక్కుగూడలో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ముసలిమడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తనపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో ముసలిమడుగు గ్రామంలో నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. రాజీవ్ గాంధీ ప్రాంగణం తుక్కుగూడ హైదరాబాద్లో తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రి.మల్లు విక్రమార్క భట్టి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్నట్లు తెలిపారు.

## తుక్కుగూడలోని భారీ బహిరంగ సభకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**-జెండా ఊపి ప్రారంభించిన యస్ సి విభాగం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య**



ఏప్రిల్ 6 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/వర్ధన్నపేట) తుక్కాగుడలో జరిగే కాంగ్రెస్ జన జాతర సభకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండలం కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య ఆధ్వర్యములో జెండా ఊపి బయలు దేరారు.ఈ రోజు సాయింత్రం హైద్రాబాద్ తుక్కాగుడాకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరాలు హజర్ కానున్నారు, ఈ సభ వేదికలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో ను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల సీనియర్ నాయకులు పొలసాని దేవేందర్ రావు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరవెల్లి లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల నాయకులు సినపెల్లి రాజు లు పాల్గొన్నారు.

## ఇల్లంద గ్రామంలో జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాల ఆక్సిడెంట్

**- మూలమలుపై వద్ద స్పీడ్ బ్రేకర్ అనివార్యం అంటున్న గ్రామ ప్రజలు**



ఏప్రిల్ 6 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/వర్ధన్నపేట)వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రాంధాన్ తండా మూల మలుపు వద్ద రెండు ధ్విచక్ర వాహనాలు డీ కొన్న సంఘటన నెలకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంద గ్రామానికి చెందిన పిట్టల అంజయ్యఅనే వ్యక్తి రాంధాన్ తండనుండి గ్రామానికి వస్తుండగా వరంగల్ నుండి వర్ధన్నపేట వైపు వెళ్తున్న అశోక్ అనే వ్యక్తి హొండా అక్టీవా పై వస్తు అంజయ్య అనే వ్యక్తి వాహనానికి తగిలించగా అంజయ్య కి కుడి చేయి కి గాయం కాగా అతని బైక్ పై ఉన్న వేరొక వ్యక్తికి ఎడమ కాలికి గాయాలు ఆయ్యాయి.ఈ సంఘటనపై గ్రామస్థులు స్పందిస్తూ ఇటువంటి సంఘటనలు పలుమార్లు జరుగుతుండడంతో ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మూల మలుపు వద్ద తప్పనిసరి స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని కోరుకుంటున్న గ్రామస్తులు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**-శక్తి కేంద్రం ఇంచార్జ్ లు బూత్ బూత్ అధ్యక్షులు వారి వారి పరిధిలో జెండా ఎగురవేయాలి**
**-ఆదేశాలు జారీ చేసిన మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి**

ఏప్రిల్ 6 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు మండలంలోని వివిధ గ్రామాలలోనే శక్తి కేంద్రం ఇన్చార్జీలు మరియు బూత్ అధ్యక్షులు వారి వారి పరిధిలో గల బూతులు లేదా గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు వివిధ గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

1. రామవరం, 201,202 2. దివిటిపల్లి,200
3. దమ్మన్నపేట, 197,198,199, 4. ఇల్లంద 219,220,221,222,223,
5. ఉప్పరపల్లి గ్రామంలోని 228,229 బూతులలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.





Symphony®
Thinking of Tomorrow
ఇండియాలో
నెంబర్ 1 కూలర్
సింఫనీ !*
Storm C 100XL
MRP (1N) : ₹16,499/-
Offer Price (1N) : ₹14,491/-
Winter 80 XLi
MRP (1N) : ₹17,499/-
Offer Price (1N) : ₹13,991/-
Sumo 115XL
MRP (1N) : ₹18,999/-
Offer Price (1N) : ₹15,991/-
80+ సంవత్సరాల చల్లదనపు అనుభవం
60+దేశాల్లో సేవలు అందించబడ్డాయి
25 మిలియన్ల+ సంతోషపడిన కస్టమర్లు
*జూలై '22 – జూన్ '23 మెట్రిక్స్ రీసెర్చ్ రిపోర్ట్ ఆధారంగా **అన్ని పన్నులతో కూడిన MRP
www.symphonylimited.com
కస్టమర్ కేర్
symphonylimited.com/care
Call: 079-35235235 / 9510976161
WhatsApp: 9510976161
ఇక్కడ స్కాన్ చేయండి
Available at all leading outlets &.
Symphony e-Shop
shop.symphonylimited.com
BAJAJ ELECTRONICS
SONOVISION
Reliance digital
croma A TATA Enterprise
vijay sales www.vijaysales.com
Pai INTERNATIONAL
IBO
amazon
Flipkart
For Trade Enquiries and More Details, Contact : 7227054733, Mahabubnagar : 9395384899, Nalgonda, Medak : 6353700667

# పవన్ కు ఎందుకీ ఆటంకాలు



విజయవాడ : పవన్ కళ్యాణ్ కు కాలం కలిసి రావడం లేదు. పార్టీ పెట్టి సుదీర్ఘ కాలం అవుతున్నా..అనుకున్న స్థాయిలో రాజకీయాల్లో రాణించడం లేదు. అందుకే ఈ ఎన్నికల్లో కూటమి కట్టి గట్టిగానే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పొత్తులో భాగంగా తనకు లభించిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. ప్రచార పర్వంలో అడుగుపెట్టారు. తాను పోటీ చేయబోతున్న పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచే శ్రీకారం చుట్టారు. కానీ అనారోగ్య సమస్యలతో ప్రచారానికి ఇబ్బంది కలుగుతోంది. పిఠాపురంలో ప్రచారం ప్రారంభించిన రోజే జ్వరం బారిన పడ్డారు. ఒకరోజు విశ్రాంతి తీసుకుని మళ్లీ ప్రచారం ప్రారంభించారు. కానీ జ్వరం వదలక పోవడంతో మరో రెండు రోజులపాటు ప్రచారానికి బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వరుసగా కలుగుతున్న ఇబ్బందులతో జనసైనికులు ఆందోళన చెందుతున్నారు. భాగస్వామ్య పార్టీలు సైతం నిరాశ పడుతున్నాయి. టిడిపి, జనసేన,బిజెపి కూటమి కట్టిన సంగతి తెలిసిందే. తమ తరపున పవన్ ప్రచారం చేయాలని ఆ మూడు పార్టీల అభ్యర్థులు కోరుకుంటున్నారు. పవన్ తమ తరపున ప్రచారం చేస్తే హైప్ వస్తుందని.. గెలుపు సునాయాసం అవుతుందని వారు భావిస్తున్నారు. మరోవైపు 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగిన జనసేన అభ్యర్థుల సైతం పవన్ పై నమ్మకం పెట్టుకున్నారు. పవన్ ను చూసి ప్రజలు తమకు ఓటేస్తారని భావిస్తున్నారు. పవన్ ఒకసారి తమ నియోజకవర్గానికి వచ్చి ప్రచారం చేస్తే చాలు అన్న రీతిలో ఉన్నారు. కానీ ఆదిలోనే పవన్ ప్రచారానికి అనారోగ్య సమస్యలు వెంటాడడం వారిలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

ఇప్పటికే పవన్ అంటే వాయిదాల వీరుడు అంటూ వైసీపీ ఆరోపిస్తోంది. ఆయన చెప్పింది చేయడు అన్నంత రీతిలో ప్రచారం చేస్తోంది. దానికి తగ్గట్టుగానే పరిస్థితి ఉండడంతో మూడు పార్టీల శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన ఉంది.ఇంకా ఎన్నికల ప్రచారానికి కేవలం 40 రోజులే మిగిలి ఉంది. మే 13న పోలింగ్ జరగనుంది. మే 11 వరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చు. ఒకవైపు జగన్ బస్సు యాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రజాగళం పేరుతో రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. కానీ పవన్ విషయంలో అలా జరగడం లేదు. దీనిపై జనసైనికులు కూడా బాధపడుతున్నారు. ఆలస్యంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు పవన్. తొలిరోజే జ్వరం బారిన పడ్డారు. దీంతో పవన్ ఇంత సుకుమారమా అని వైసిపి సోషల్ మీడియా ట్రోల్ చేస్తుంది. ప్రజాక్షేత్రంలో తిరగాలంటే స్టామినా కావాలంటూ ఎద్దేవా చేస్తోంది. ఇది జనసేనకు ఇబ్బందికర అంశంగా మారింది. పవన్ కార్యక్రమాలేవి అనుకున్న రోజుకు ప్రారంభం కావు. ఎన్నికల ప్రచారం విషయంలో కూడా ఇలానే జరిగింది. తొలుత ఒక షెడ్యూల్ విడుదల చేశారు. దానిని మార్పు చేసి మరోసారి ప్రకటించారు.మిగతా పార్టీల అధినేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు సైతం తన వయసును లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా రోజుకు మూడు అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోలు, ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. అటు జగన్ సైతం రోజుకో పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో బస్సు యాత్ర కొనసాగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలో చరిష్మ గల నేతగా పవన్ ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఒకవైపు కార్యక్రమాలను వాయిదా వేస్తున్నారు. మరోవైపు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇలా అయితే కష్టమేనని సగటు జనసైనికుడే అభిప్రాయపడుతున్నాడు. అటు మిగతా భాగస్వామ్య పార్టీల్లో సైతం పవన్ వ్యవహార శైలి పై ఒక రకమైన అసంతృప్తి ఉంది. ఉన్నది తక్కువకాలం కావడంతో పవన్ యాక్టివ్ కావాల్సిన అవసరం ఉంది. మరి పవన్ దూకుడు పెంచుతారో? లేదో? చూడాలి.

# చంద్రబాబుకు జగన్ అస్త్రాలు

విజయవాడ : చంద్రబాబు రాజకీయ చాణుక్యుడు. నాలుగున్నర దశాబ్దాల్లో రాజకీయంగా రాటుదేలిన వ్యక్తి. ఎక్కడ ఏం మాట్లాడాలో కూడా ఆయనకు తెలుసు. ప్రత్యర్థి ఎంతటి వాడైనా అంచనా వేయగలరు. అందుకు అనుగుణం గా మాట్లాడగలరు. పరిస్థితిని తన చెప్పు చేతల్లోకి తీసుకురాగలరు. గత ఎన్నికలకు ముందు ప్రధాని మోదీని విభేదించి దేశవ్యాప్తంగా పర్యటించారు. భార్యనే చూడని వాడు భారతదేశాన్ని ఏం చూస్తాడంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు అదే చంద్రబాబు ప్రధాని మోదీని భారతదేశానికి మార్గదర్శిగా అభివర్ణిస్తున్నారు. అంటే ఆయన వైఖరి ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.గత ఎన్నికల్లో చంద్రబాబుపై జగన్ పై చేయి సాధించారు. అందుకు ఎన్నో రకాల శక్తులు పనిచేశాయి. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్టు.. చంద్రబాబుపై ఉన్న కోపంతో జగన్ కు బిజెపి నుంచి అంతులేని సహాయం లభించింది. చంద్రబాబుకు చిరకాల ప్రత్యర్థి అయిన కేసీఆర్ నుంచి కూడా సపోర్ట్ లభించింది. చంద్రబాబుకు అంతర్గతంగా ఉన్న శత్రువులు సైతం జగన్ తో చేతులు కలిపారు. అందరూ కలిసి కొట్టడంతో చంద్రబాబు ఒంటరి అయ్యారు. ఓటమి పాలయ్యారు. కానీ ఆ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకున్నారు. తనపై చేసిన ప్రయోగాన్ని ఇప్పుడు జగన్ పై తిప్పి కొడుతున్నారు.

తాజాగా జగన్ చేస్తున్న వ్యాఖ్యలను సైతం తనకు అనుకూలంగా మార్చుకుంటు న్నారు. రాష్ట్రవ్యా ప్తంగా జగన్ బస్సు యాత్ర చేపడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ఆయన చంద్రబాబుని టార్గెట్ చేసుకుంటున్నారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో పశుపతి అని కామెంట్స్ చేశారు.పసుపు పార్టీ అధినేత కావడంతో ఆ తరహా ఆరోపణలు చేసి ఉంటారని తెలుసు.కానీ అదే పశుపతి వ్యాఖ్యలను చంద్రబాబు తనదైన శైలిలో తిప్పుకొ ట్టారు.పశుపతి అంటే శివుడని.. ఈ లోకాన్ని కాపాడేందుకు అవతరించాడని.. జగన్ ఈ లోకానికి ఇబ్బంది పెడుతున్నాడని.. తనతో పాటు తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాడని.. ప్రజల నుంచి జగన్ విముక్తి కలిగించడానికి నేను పశుపతినే అంటూ వ్యాఖ్యానించారు. ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతున్న జగన్ ప్రత్యర్థులకు ఏరి కోరి అస్త్రాలు అందిస్తుండడం.. అభిమానులకు మింగుడు పడడం లేదు. ఈ తరహా వ్యాఖ్యలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని వారు సూచిస్తున్నారు

# అనపర్తి సీటు మార్పు తప్పదా

కాకినాడ : ఏపీలో ఎన్నికల వేళ ఇంకా సీట్లు పంచాయితీ తేలడంలేదు. ఇప్పటికే వైసీపీ రాష్ట్రంలోని అన్ని సీట్లు పూర్తిస్థాయిలో ఖరారు చేసిన పరిస్థితి ఉండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సీట్ల పంచాయితీ తేలడంలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానంపై సందిగ్ధత వీడడంలేదు. ఉమ్మడి పొత్తులో భాగంగా బీజేపీకు కేటాయించిన అనపర్తి సీటు మార్పు అనివార్యం అన్న మాటలు వినిపిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అనపర్తి అసెంబ్లీ నియోజవర్గంలో ముందు నుంచి కూటమి తరపున నల్లమిల్లి రామకృష్ణారెడ్డికే సీటు దక్కుతుందని అంతా భావించారు. ఆయన ముందు నుంచి పూర్తి సన్నద్ధతతో ఉన్నారు కూడా. టీడీపీ తొలిజాబితాలో అనపర్తి నియోజకవర్గం నుంచి రామకృష్ణారెడ్డి పోటీ చేస్తారని కూడా ప్రకటించారు. అయితే ఆ తరువాత ఏర్పడిన బీజేపీతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి సీట్లు కేటాయింపులో మార్పులు తలెత్తాయి. అనపర్తి నియోజకవర్గంలో అనూహ్యంగా బీజేపీకు కేటాయించారు. బీజేపీ నుంచి మాజీ సైనికుడు ఎం.శివకృష్ణంరాజుకు అవకాశం కల్పించింది. దీంతో అనపర్తి నియోజకవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళనబాట పట్టారు. నెగ్గే సీటును ఎందుకు పాడు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనలు రోజుల తరబడి జరగడంతో కూటమి మనసు మార్చుకునే పనిలో పడిందట. నల్లమల్లి రామకృష్ణారెడ్డి అభ్యర్థిత్వాన్ని పునపరిశీలన చేసి అనపర్తి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దింపేందుకు మొగ్గు చూపుతోందని తెలుస్తోంది. ఇప్పటికే రామకృష్ణారెడ్డి అవసరమైతే ఇండిపెండెంట్‌గా రంగంలో దిగేందుకు నియోజకవర్గం అంతా పాదయాత్ర చేపట్టగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడంతో అధిష్టానం మనసు మార్చుకుందని తెలుస్తోంది.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరేచోట బీజేపీ పెద్దగా ఆసక్తి కనపరచకపోగా జిల్లా బీజేపీ నాయకులు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం(ఎస్సీ) నియోజకవర్గంపైనే దృష్టిసారించాయి. గతంలో ఈ నియోజకవర్గం నుంచి ఓసారి బీజేపీ గెలుపొందింది. పార్టీ సీనియర్ నాయకుడు అయ్యాజీవేమా ఇక్కడి నుంచి బీజేపీ నుంచి పోటీచేసి గెలుపొందారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని కూటమి పెద్దలకు బీజేపీ నాయకులు ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే ఈ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ గడ్డి సత్యనారాయణ అనే అభ్యర్థిని ప్రకటించింది. ఆయన ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ సమయంలో ఆయన్ని కదపడం సరైంది కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.పి.గన్నవరం సీటు విషయంలో సందిగ్ధత నెలకొనగా అమలాపురం కూడా పరిశీలిస్తోందని మరో వాదన వినిస్తుంది. ఇక్కడ టీడీపీ నుంచి కూటమి అభ్యర్థిగా అయితాబత్తుల ఆనందరావును పోటీలో పెట్టింది. బీజేపీకు కేటాయించిన సీట్లకు సంబందించి అనపర్తి గనుక మార్చితే ఆ ప్రభావం అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడే పరిస్థితి ఉందని చర్చ జరుగుతోంది. మొత్తం మీద అనపర్తి అభ్యర్థిని మారిస్తే ఆ ప్రభావం పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడుతుందని, అది వైసీపీకు కలిసొచ్చే అంశమని పలువురు చెప్పుకుంటున్నారు.

# కొడుకా... కూతురా... విజయమ్మ ఎటూ వైపు?



కడప : వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు ఇడుపుల పాయలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమానికి జగన్ తల్లి విజయలక్ష్మి వచ్చారు. కుమారుడ్ని ఆశీర్వదించారు. ఈ పరిణామం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. తల్లి విజయలక్ష్మి మద్దతు జగన్‌కు ఉన్నట్లేనా అని చర్చించుకున్నారు. అయితే కొద్ది రోజుల తర్వాత వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనకు ఇడుపుల పాయకు వచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆమెతో పాటు ప్రత్యేక విమానంలో విజయలక్ష్మి వచ్చారు. కుమార్తె షర్మిలను కూడా ఆశీర్వదించారు. అంటే.. అటు కుమారుడికి.. ఇటు కుమార్తెకు కూడా ఆమె మద్దతుగా ఉంటున్నారు. అయితే ఇప్పుడు ఒకరిపై ఒకరు రాజకీయం చేసుకుంటున్నారు. జగన్ విమర్శలు చేస్తున్నారు. షర్మిల జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇద్దరి వైపు ఉండటం సాధ్యం కాదు. మరి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉంటుంది ? వైఎస్ విజయమ్మ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కుమారుడి వైపు ఉండాలా?కుమార్తె వైపు ఉండాలన్నది తేల్చుకోలేకపోతున్నారు. ఆ ఇద్దరూ తనకు రెండు కళ్ళు అని గతంలోనే ఆమె చెప్పుకొచ్చారు. అందుకే ఇద్దరినీ ఆశీర్వదిస్తున్నారు. ఆప్యాయతను పంచుతున్నారు. కానీ ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఆమె సాధారణ గృహిణి. ఏనాడైతే ఆయన చనిపోయారో.. అప్పటినుంచి పిల్లల రాజకీయ ఉన్నతి కోసం బయటకు రావాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరు పిల్లలు ప్రత్యర్థులుగా మారడంతో ఎవరి వైపు ఉండాలో తెలియక సతమతమవుతున్నారు.అన్న జగన్ ను విభేదించి తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టారు. ఆ సమయంలో వైసీపీ గౌరవ అధ్యక్షురాలుగా వైఎస్ విజయమ్మ ఉన్నారు. ఏపీలో తన కుమారుడు అధికారంలోకి రావడం, తెలంగాణలో షర్మిల అదృష్టాన్ని పరీక్షించుకోవడం దైవసంకల్పంగా భావించారు. అప్పుడున్న పరిస్థితుల్లో షర్మిలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. వైసిపి గౌరవ అధ్యక్షురాలు పదవికి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు అదే షర్మిల ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం.. సోదరుడిని ప్రత్యర్థి గా భావించి టార్గెట్ చేయడం.. అటు వైసీపీ సైతం షర్మిలకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తుండడం..అవి పతాక స్థాయికి చేరడంతో విజయమ్మ ఎటువైపు నిలుస్తారు అన్నది ప్రశ్నర్ధకంగా మారింది.ఇటీవల జగన్ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇడుపాలపాయలోని తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు వైఎస్ విజయమ్మ స్వయంగా హాజరై జగన్ ను ఆశీర్వదించారు. ఆత్మీయతను పంచి వెన్ను తట్టి ప్రోత్సహించారు. అయితే అక్కడికి కొద్ది రోజులకే షర్మిల కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాతో ఇడుపాల పాయకు వెళ్లారు. ఆమె వెంట ప్రత్యేక విమానంలో విజయమ్మ కూడా వచ్చారు.అక్కడే షర్మిల తాను ఎందుకు కడప నుంచి పోటీ చేస్తోంది.. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డికి మరోసారి జగన్ టికెట్ ఇచ్చారని తప్పు పట్టారు. జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విజయమ్మ సమక్షంలోనే ఆరోపించారు. తనకు ఎంపీ సీటు ఇవ్వాలని కోరినందునే వివేకానంద రెడ్డిని హత్య చేశారని కూడా చెప్పుకొచ్చారు. అయితే విజయమ్మ సమక్షంలోనే షర్మిల ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.అయితే పిల్లలిద్దరి విషయంలో విజయమ్మ ఓ రకమైన ఇబ్బంది పడుతున్నారు. అయితే ఆమె షర్మిల వెంట ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు. కానీ జగన్ వివేకానంద రెడ్డి హత్య నిందితులను వెనుకేసుకు రావడం విజయమ్మకు సైతం ఇష్టం లేదని.. కానీ కుమారుడిని వదులుకునేందుకు ఆమె మనసు అంగీకరించడం లేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు రాజకీయాల జోలికి వెళ్లే అవకాశం ఆమెకు కలగలేదు. కానీ పిల్లలిద్దరికీ పొలిటికల్ లైఫ్ ఇవ్వాలన్న ఆలోచనతో ఆమె బయటకు వచ్చారు. వరికీ మద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇది సీఎం జగన్‌కు ఇబ్బందే. అందుకే మధ్యేమార్గంగా.. ఇడుపుల పాయలో ప్రార్థనలు చేసే సందర్భాల్లో జగన్ వెంట ఉండేలా ఒప్పించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితి ప్రకారం చూస్తే.. విజయమ్మ గతంలోలా ఎన్నికల ప్రచారంలో పాల్గొనే పరిస్థితి లేదని భావిస్తున్నారు. తన బిడ్డను మరోసారి గెలిపించాలని ఆమెనోరారా కోరలేరు. ఎందుకంటే ఇద్దరు బిడ్డలు అధికారం కోసం పోరాడుతున్నారు. ఏ బిడ్డ కోసం అన్నది ఆమె తేల్చుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితి వైఎస్ విజయమ్మను ఒత్తిడికిగురి చేసేదే.ఇప్పుడు పిల్లలు ఇద్దరు ప్రత్యర్థులుగా మారడంతో.. ఎవరి వైపు ఉండాలో తెలియక.. బ్యాలెన్స్ గా ముందుకు సాగుతున్నారు. అయితే ఈ పరిణామ క్రమంలో రాజశేఖర్ రెడ్డి కుటుంబ చరిత్ర మసకబారుతుండడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గాజువాకలో నువ్వా, నేనా?

విశాఖపట్టణం : సాగర నగరం విశాఖలో కీలక నియోజకవర్గం గాజువాక... వైజాగ్‌కే వన్నె తెచ్చిన ఉక్కు పరిశ్రమ ఉన్న ప్రాంతం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఓటర్లుగా ఉన్న నియోజకవర్గం.. ఓ విధంగా చెప్పాలంటే గాజువాక ఓ మినీ భారత్..ఈ హాట్ సీట్ లోనే గత ఎన్నికల్లో జనసేనాని పవన్‌కు ఝలక్ ఇచ్చారు స్థానిక ఓటర్లు? చంటిగాడు లోకల్ అన్నట్లు స్థానిక నేతలకే పెద్దపీట వేసే గాజువాకలో ఈసారి రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ వైసీపీ అభ్యర్థిగా, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ ఇద్దరూ లోకలే? మరి ఈ ఇద్దరిలో విజేత ఎవరు? గాజువాకపై ఎగిరే జెండా ఏది?ఉక్కు నగరం విశాఖలో గట్టి నియోజకవర్గం గాజువాక? స్టీల్ ప్లాంట్‌తో పాటు, ఆటోనగర్ ఇండస్ట్రియల్ కారిడార్‌తో గాజువాక పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. అంతేకాదు జాతీయ రహదారి పొడవునా విస్తరించిన ఈ నియోజకవర్గం ఆర్థికంగా రాష్ట్రానికి గుండె లాంటి ప్రాంతం.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులతోపాటు, ఆటోనగర్ పరిశ్రమల్లో పని చేసే కార్మికులు ఓట్లు ఎక్కువగా ఉండే గాజువాక నియోజకవర్గంలో ఈసారి ఇద్దరు మాస్ లీడర్లు నువ్వానేనా అన్నట్లు తలపడుతున్నారు.2009లో ఏర్పడిన గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలోని 19 వార్డులలో విస్తరించింది. ఇప్పటివరకు మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కో ఎన్నికలో ఒక్కో పార్టీ అభ్యర్థి గెలిచారు. వరుసగా ఒకే పార్టీ అభ్యర్థి గెలవడం గాని, లేదా ఒకేపార్టీ రెండు ఎన్నికల్లో గెలవడం గాని ఇప్పటివరకు జరగలేదు. మె?త్తం మూడు లక్షల ఓటర్లు ఉన్నారు. స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, గంగవరం పోర్టు, కోరమండల్, బిహెచ్‌సీఎల్ వంటి ప్రధాన సంస్థలు గాజువాకలోనే ఉన్నాయి.ఇక్కడ యాదవ, కాపు సామాజిక వర్గాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ రెండు వర్గాలకే ప్రధాన పార్టీలు టికెట్స్ ఇస్తుంటాయి. రెడ్డిక, గవర, వెలమ ఇతర బీసీ సామాజికవర్గాలకు దాదాపు 20 వేల చొప్పున ఓటింగ్ ఉంది. ఈ లెక్కల ఆధారంగానే గత 3 దఫాలుగా ఇక్కడ అభ్యర్థులకు ప్రాధాన్యం లభించింది. పీఆర్పీ నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన చింతలపూడి వెంకటరామయ్య గెలిస్తే.. 2014లో యాదవ నేత పల్లా శ్రీనివాస్ ఎమ్మెల్యే అయ్యారు. 2019లో త్రిముఖ పోటీలో వైసీపీ, జనసేన హోరాహోరీగా తలపడ్డాయి. జనసేనాని పవన్ పోటీ చేయగా, టీడీపీ భారీగా ఓట్లు చీల్చింది. దీంతో పవన్ సుమారు 16 వేల ఓట్ల తేడాతో ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతిలో ఓడిపోయారు.ప్రస్తుతం గాజువాకలో హోరాహోరీగా ఫైట్ జరుగుతోంది. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తొలిసారిగా గాజువాక నుంచి పోటీ చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచే కార్పొరేటర్‌గా పనిచేసిన అమర్‌నాథ్, 2019 ఎన్నికల్లో అనకాపల్లి ఎమ్మెల్యేగా బరిలో దిగారు. ఈసారి మాత్రం ఆయనను గాజువాక నుంచే బరిలోకి దింపింది వైసీపీ.. గతంలో వీరి తల్లిదండ్రులు, ఇప్పుడు తనయులు తలపడుతుండటం ఆసక్తికరంగా మారింది. ఇద్దరు నేతలకూ రాజకీయ వారసత్వం ఉంది. వాస్తవానికి ఇక్కడ గెలుపు అంత ఈజీ కాదు. ఎందుకంటే అధికార పార్టీలో ఇప్పటికే ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. గతంలో ఓ ఇన్‌చార్జిని నియమించిన వైసీపీ.. కొద్దిరోజుల క్రితమే మంత్రి అమర్‌నాథ్ అభ్యర్థిత్వాన్ని ఖాయం చేసింది. టీడీపీ, బీజేపీ, జనసేన తరపున ఒకరిద్దరి పేర్లు వినిపించినా, చివరికి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేరే ఖరారైంది.పల్లా శ్రీనివాసరావు 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి విశాఖ ఎంపీగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం టీడీపీలో చేరి 2014లో గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓటమి మూటగట్టుకున్నారు. ప్రస్తుతం విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఇక గుడివాడ అమర్‌నాథ్‌ది పూర్తి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబమే. ఆయన తాత గుడివాడ అప్పన్న 1978లో పెందుర్తి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం గాజువాక నియోజకవర్గం అప్పట్లో పెందుర్తి పరిధిలో ఉండేది. అమర్ తండ్రి గుడివాడ గురునాథరావు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.గుడివాడ గురునాథరావు, పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం గతంలో ఒకరిపై ఒకరు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సింహాచలంపై గురునాథరావు 19 వేల 903 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇదిలా ఉంటే ఇప్పుడు పోటీలో ఉన్న ఇద్దరికీ బలమైన రాజకీయ, సామాజిక నేపథ్యం ఉండటంతో పాటు ఇద్దరూ స్థానికులే కావడం మరో విశేషం. ఈ పరిస్థితుల్లో ఈ ఇద్దరు వారుసుల్లో ఎవరు గెలుస్తారన్నది ఉత్కంఠ రేపుతోంది.గాజువాకలో పోరు ఎలా ఉన్న అభ్యర్థుల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు ఇరు పార్టీలు ఇచ్చుకుంటూ వచ్చాయి. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 2009, 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో పవన్ కళ్యాణ్ పై పోటీ చేసిన తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో పవన్‌ను ఓడించి రాష్ట్రంలో సంచలనం సృష్టించారు నాగిరెడ్డి. కానీ, ఈ దఫా సీటు దక్కించుకోలేకపోయారు.ఇక తన తండ్రి గురునాథరావు మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చిన అమర్‌నాథ్ టీడీపీ నుంచి తొలుత కార్పొరేటర్‌గా విజయం సాధించారు. ఆ తరువాత వైసీపీలో చేరి 2014లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఇప్పుడు అనుహ్యంగా గాజువాక టికెట్ దక్కించుకున్నారు. తన తాత తండ్రి మాదిరిగానే తనను ఆదరించాలంటూ ప్రచారంలో దుసుకుపోతున్నారు. అమర్ గాజువాక నియెజకవర్గంలో ఉన్న వివిధ సామాజిక వర్గాల నాయకులతో సమావేశాలు, చర్చలు ప్రచారాలతో బిజీబిజీ అయిపోయారు. అందరినీ కలుపుకునిపోయి మరోసారి గాజువాకలో వైసీపీ జెండా ఎగుర వేస్తామని అమర్ అంటున్నారు.ఇక టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లా శ్రీనివాస్ గాజువాక నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తరువాత జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడమే కాకుండా, నియోజకవర్గంపైనా స్పష్టమైన ముద్ర వేశారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నా పల్లా శ్రీనివాసరావు.. ఒకానొకదశలో వైసీపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, అదంతా దుష్ప్రచారమే అని చెప్పుకొచ్చిన పల్లా? పార్టీ విధేయతతో టికెట్ దక్కించుకున్నారు. మాస్ లీడర్ ఇమేజ్ సొంతం చేసుకున్న పల్లా.. ఈసారి గెలుపుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రచారంలో జోరు చూపుతున్న పల్లా వైసీపీ అభ్యర్థి మంత్రి గుడివాడకు గట్టి పోటీ ఇస్తున్నారు.

# రసవత్తరంగా రాజకీయాలు...మామ, అల్లుళ్ల పోటీ

విశాఖపట్టణం : ఆమదాలవలస నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ నియోజకవర్గంలో మామా అల్లుళ్ళ మధ్య పోటీ నెలకొనగా స్వతంత్ర అభ్యర్థి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రజలలోకి వెళ్తున్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ్మినేని సీతారాం మరోసారి ఆమదాలవలస నుంచి బరిలోకి దిగుతున్నారు. 10వ సారి ఆయన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ పడుతున్నారు. ఆయన స్పీడ్ కి అడ్డుకట్టు వేసేందుకు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ ప్రయత్నాలు సాగిస్తున్నారు.అటు తమ్మినేని సీతారాం ఇటు కూన రవికుమార్ లు పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నా రు. వైకాపాలో ఉంటూ ఆ పార్టీలో జరిగిన అవమానాలతో రాజీనా మా చేసిన సువ్వారి గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్దమై ప్రచా రం చేసుకుంటున్నారు. దీంతో ముగ్గురు నాయకులు కూడా నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రచారాలను నిర్వహి స్తున్నారు. వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాం ఆమదాలవలస సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ ఎన్నికలలో ఆయన తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ ను బరిలోకి దింపా లని భావించారు. అయితే వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికలలో తమ్మినేని సీతారాంనే పోటీ చేయాలని స్పష్టం చేయడంతో ఆయన బరిలో నిలిచారు. ఆమదాలవలస వైకాపా అభ్యర్థిగా ఆయననే పార్టీ ప్రకటించింది. దీంతో తమ్మినేని సీతారాం నియోజ కవర్గంలో ప్రచారాన్ని ప్రారంభించారు.ఆమదాలవలస నియోజక –వర్గంలో ఆమదాలవలస మున్సిపాల్టీతో పాటు ఆమదాల వలస మం డలం, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాలు ఉండగా వాటిలో రోజుకో ప్రాంతంలో తమ్మినేని ప్రచారాన్ని సాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తూ మరోసారి వైకాపాకి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల చెంతకే ప్రభుత్వ సేవలను తీసుకువచ్చిన, లబ్ధిదారులకి నేరుగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఇదే సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలను నమ్మవద్దని కూడా ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఆమదాలవలస నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ లను రానున్న ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకి తెలియజేస్తున్నారు. ఇంటింటి వెళ్ళి ప్రజలను కలుసుకు ంటూ వారి మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఆమదాలవలస నియోజకవర్గం నుంచి తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న కూన రవికుమార్ కూడా గ్రామాలలో తిరుగుతున్నారు. ఇంటింటికి వెళ్ళి విస్తృత ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్ర ం అభివృద్ధి చెందుతుందని, ఆయన వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారని ప్రజలకి వివరిస్తున్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో ప్రజలపై భారాలను మోపారని, చార్జీల మోత మ్రోగించారని తెలియజేస్తున్నారు. వైకాపా నేతల అవినీతి, అక్రమాల కు అడ్డుకట్టు వేయాలంటే రాష్ట్రంలో తెదేపా, జనసేన, బిజెపిల ఉమ్మడి ప్రభుత్వం రావాలని కూన రవికుమార్ తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు. తెదేపా, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కూన రవికుమార్ తో పాటు ప్రచార కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొంటున్నారు.రానున్న ఎన్నికలలో ఆమదాలవలస నుంచి తనను, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు గా కింజరాపు రామ్మోహన్నాయుడును గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంలు వరుసకి మామా అల్లుళ్ళు కాగా వారి మధ్య పోటీ రసవత్తరంగా మారింది. 2009 నుంచి వరుసగా జరుగుతున్న ఎన్నికలలో తమ్మినేని సీతారాం, కూన రవికుమార్ లు ఆమదాలవలస నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డేపల్లి సత్యవతి అక్కడ గెలుపొందగా 2014లో కూన రవికుమార్ తెదేపా అభ్యర్థిగా విజయం సాధించారు. 2019 ఎన్నికలలో వైకాపా తరపున తమ్మినేని సీతారాం గెలుపొందారు. 2024 ఎన్నికలలో మరోసారి వైకాపా తరపున తమ్మినేని సీతారాం, తెదేపా, జనసేన, బిజెపి పార్టీల తరపున కూన రవికుమార్ లో పోటీ చేస్తూ విజయం కోసం శ్రమిస్తున్నారు.వైకాపాకి రాజీనామా చేసిన పొందూరు మండలానికి చెందిన నాయకుడు సువ్వారి గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. తన అనుయాయులు, మద్దతుదారులతో సమాలోచనలు చేసిన ఆయన నియోజకవర్గంలో ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. మామా, అల్లుళ్ళ అవగాహన రాజకీయాలకు చరమగీతం పాడేలా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని సువ్వారి గాంధీ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు.

# పెద్దపల్లిలో ఆసక్తికరంగా పోటీ

కరీంనగర్ : తెలంగాణలో లోక్‌సభ సమరం ఆసక్తికరంగా మారుతోంది. కాకా ప్యామిలీకి కంచుకోటైన పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండుసార్లు కారు జోరు చూపింది. ఐతే ఈ సారి కారుకు బ్రేక్‌లు వేసేలా కాకా మనవడినే రంగంలోకి దింపింది హస్తం పార్టీ. అటు బీఆర్ఎస్ కూడా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పోటీకి పెట్టగా బీజేపీ గోమాస శ్రీనివాస్‌ను బరిలోకి దింపడంతో పోరు ఆసక్తికరంగా మారింది. ఈ సారి ఎలాగైనా హస్తం జెండా ఎగరేసి పూర్వవైభవం చాటాలనే కసితో కాంగ్రెస్ పనిచేస్తుండగా, అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్.. మరోవైపు బీజేపీ కూడా వ్యూహప్రతివ్యూహాలతో సిద్ధమవుతున్నాయి. తెలంగాణలోని పెద్దపల్లి పార్లమెంట్ సీటుదో ప్రత్యేకత.. సింగరేణి కార్మికులు ప్రభావం ఎక్కువగా ఉండే ఈ పార్లమెంట్ సెగ్మెంట్‌లో గత పదేళ్లుగా బీఆర్ఎస్‌దే హవా. ఐతే పదేళ్ల క్రితం వరకు తమ కంచుకోటగా ఉన్న పెద్దపల్లిని ఈ సారి భారీ విక్టరీతో తన ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్.. మరోవైపు బీజేపీ కూడా ప్రధాని మోదీ చరిష్మాతో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. మొత్తానికి మూడు పార్టీలు తగ్గేదేలే అన్నట్లు ఎత్తులు.. పై ఎత్తులతో రాజకీయాన్ని రక్తికట్టిస్తున్నాయి. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో విస్తరించిన ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రామగుండం, పెద్దపల్లి, మంథని, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, ధర్మపురి నియెజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ ఏడు నియోజకవర్గాలను క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తం ఏడు చోట్ల కలిపి 6 లక్షల 82 వేల 33 ఓట్లు సాధించి తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది కాంగ్రెస్. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీకి 3 లక్షల 36 వేల 374 ఓట్లు వచ్చాయి. గతంలో బీఆర్ఎస్ హవా కొనసాగిన




పెద్దపల్లిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి రివర్స్ ఫలితాలు వచ్చాయి. ఇక ఈ సారి ఎలాగైనా గెలవాలని కలలు కంటున్న బీజేపీకి ఏడు నియోజకవర్గాల పరిధిలో కేవలం 79 వేల 418 ఓట్లు మాత్రమే వచ్చాయి. అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయాలు సాధించగా, పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితుల్లో మార్పు వచ్చిందనే ఆశతో ప్రతిపక్ష పార్టీలు పోటీకి రెడీ అవుతున్నాయి. సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత కాంగ్రెస్‌లో చేరగా.. సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. ఇక ఎప్పటి నుంచో ఎంపీ కావాలని కలలు కంటున్న గోమాశ శ్రీనివాస్‌ను బరిలోకి దింపింది బీజేపీ. ఈ రెండు పార్టీలకు దీటుగా ఆర్థిక బలం, రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న కాకా మనవడు గడ్డం వంశీకి టికెట్ ఇచ్చింది కాంగ్రెస్. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలు ఉన్నాయి. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులే గెలుపోటములను డిసైడ్ చేస్తారు. ప్రస్తుతం పార్లమెంట్ పరిధిలో 7 నియెజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండడంతో ఆ పార్టీలో గెలుపు ధీమా ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేయాలని బీఆర్ఎస్ పక్కా స్కెచ్ వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దపల్లిలో గెలవాలనే టార్గెట్‌తో సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్‌కు టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొప్పుల.. గత ఎన్నికల్లో అనూహ్యంగా ఓడిపోయారు. సింగరేణి మాజీ కార్మికుడైన కొప్పులకు ఈ ప్రాంతంలో బంధువర్గం, స్నేహితులు, అనుచరులు ఎక్కువగా ఉన్నారు. గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన మేడారం నియెజకవర్గంలో భాగమైన రామగుండం, ధర్మపురి నియెజకవర్గాల్లో కొప్పులకు అభిమానులు ఉన్నారు. దీనికి తోడు కోల్‌బెల్ట్ వ్యాప్తంగా కారు పార్టీ ఓటు బ్యాంక్ బలంగా ఉండటంతో గెలుపుపై ఆశలు పెట్టుకుంటోంది బీఆర్ఎస్. తనకున్న విస్తృత పరిచయాలే ఎంపీగా గెలిపిస్తాయని కొప్పుల ఈశ్వర్ కూడా నమ్మకంగా చెబుతున్నారు. ఇక ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలంతో.. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామంటున్నారు హస్తం అభ్యర్థి గడ్డం వంశీ. బలమైన ఆర్థిక నేపథ్యం, గణమైన కుటుంబ రాజకీయ వారసత్వంతో వంశీకి టికెట్ ఖరారు చేసిన హస్తం పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఊపును కొనసాగిస్తామంటోంది. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తనయుడైన గడ్డం వంశీ తన తాత, దివంగత నేత, కాకా వెంకటస్వామి రాజకీయ వారసత్వానికి తోడుగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే ప్రచారం చేసుకుంటున్నారు. తన తాత, తండ్రి ఇద్దరూ ఎంపీలుగా పనిచేయడం, అప్పట్లో వారు తెచ్చిన పథకాలు, నిధులతోనే పెద్దపల్లిపై స్పష్టమైన ముద్రవేశారని, తాను ప్రచారానికి వెళితే.. నాటి సంగతులనే ప్రజలు గుర్తు చేస్తున్నారని చెబుతున్నారు వంశీ. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు సింగరేణిలో ఆ పార్టీ అనుబంధ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలవడం కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా చెబుతున్నారు. ఇదే సమయంలో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న గోమాస శ్రీనివాస్ చీల్చే ఓట్లు కూడా కీలకంగా మారాయి. 1993 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన గోమాస శ్రీనివాస్.. 2009లో కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. అప్పట్లో టీఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 2 లక్షల 64 వేల 731 ఓట్లు సాధించారు. ఆ ఎన్నికల్లో ఓటమి తర్వాత టీఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చిన గోమాస.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు టికెట్ దక్కలేదనే అసంతృప్తితో ఈ మధ్యే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉండగా? అందులో గోమాస శ్రీనివాస్ సామాజికవర్గమైన మహవీర్ నేతకాని సామాజికవర్గానికి 2 లక్షల 25 వేల 875 ఓట్లు ఉన్నాయి. ఈ ఓటు బ్యాంకు తనకు కలిసి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు గోమాస శ్రీనివాస్. మొత్తానికి ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్నా అభ్యర్థులు తమ సామాజికవర్గ ఓట్లతో పాటుగా.. ఇతర వర్గాల ఓట్లను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో పడ్డారు. ప్రస్తుతం పోటీ పడుతున్న అభ్యర్థులు నేతకాని, మాల సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో? ఇందులో మాదిగ సామాజికవర్గం ఎవరివైపు మొగ్గుచూపుతుందనేది ఆసక్తి కరంగా మారింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన ఓటర్లు? ఈ సారి ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

# రికార్డు స్థాయిలో విదేశీమారక నిల్వలు

ముంబై : కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25లో జరిగిన మొదటి ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఫలితాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ ఎంపీసీ సమావేశం ఏప్రిల్ 03 బుధవారం నాడు ప్రారంభమైంది, ఈ రోజు ఉదయం వరకు 3 రోజుల పాటు కొనసాగింది. ద్వైమాసిక (2 నెలలకు ఒకసారి) ద్రవ్య పరపతి విధాన సమీక్షలో, రెపో రేటులో ఆర్‌బీఐ ఎంపీసీ ఎలాంటి మార్పులు చేయలేదు. అందుకే రెపో రేటును గతంలో లాగే 6.50 శాతం వద్దే కొనసాగించామని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రివర్స్ రెపో రేటు 3.35 శాతం వద్ద, బ్యాంక్ రేటు కూడా 6.75 శాతం వద్ద స్థిరంగా ఉంచారు. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ 5:1 మెజారిటీతో పాలసీ రేట్లపై నిర్ణయం తీసుకుంది.

1. భారతదేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 645.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, 29 మార్చి 2024న ఈ రికార్డ్ సాధ్యమైంది. కొంతకాలం క్రితం, మన దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ ఈ సమస్యపై నిశితంగా దృష్టి పెట్టి పరిష్కరించింది. కేంద్ర బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని కొనసాగించింది.
2. ప్రధాన ద్రవ్యోల్బణం రేటులో తగ్గుతోంది. కానీ, ఖీఃఎ లక్ష్యమైన 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీనిని నియంత్రిత లక్ష్యానికి తీసుకురావడం మా ప్రాధాన్యతల్లో ఒకటి.
3. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా, అఖఎ ఇన్‌ఫ్లేషన్ ను (వినియోగదారు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం) నిర్దేశించిన పరిధిలోకి తీసుకురావడం అవసరం.
4. కీలక ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఖీఃఎ సిద్ధంగా ఉంది. ఆర్‌బీఐ లక్ష్యమైన 4 శాతానికి ద్రవ్యోల్బణాన్ని తీసుకురావడంలో ఓఖఅ నిబద్ధతగా పని చేస్తుంది.
5. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, సముద్ర వాణిజ్య మార్గాల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచ స్థాయిలో ఆందోళన ఉంది.
6. ఆర్థిక వ్యవస్థలో ఉదారవాద వైఖరిని ఉపసంహరించుకోవాలన్న నిర్ణయానికి ఖీఃఎ ఓఖఅ కట్టుబడి ఉంది.
7. 2024-25 ఆర్థిక సంవత్సరంలోని 1, 3, 4 త్రైమాసికాల్లో ఆర్థిక వృద్ధి రేటు ( 7 శాతం లేదా అంతకంటే ఎక్కువగా నమోదయ్యేలా లక్ష్యం నిర్దేశించారు. రెండో త్రైమాసికానికి మాత్రమే 6.9 శాతం లక్ష్యంగా పెట్టుకున్నారు.
8. భారత ఆర్థిక వ్యవస్థలోని బలానికి అనుగుణంగా భారతీయ రూపాయి స్థిరంగా ఉంది, పటిష్టమైన పునాదిపై ఉన్నట్లు కనిపిస్తోంది.
9. దేశంలో ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడుల మొత్తం వేగంగా పెరుగుతోంది.
10. ఆహార ద్రవ్యోల్బణం రేటులో నిరంతర హెచ్చుతగ్గులు ఉన్నాయి. అయితే, 2025 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇది ఖీఃఎ నిర్దేశించిన 4 శాతం లక్ష్యం లోపులోకి వచ్చి 3.8 శాతం వద్ద కొనసాగుతుందని అంచనా.

# తగ్గుతోన్న ద్రవ్యోల్బణం

ముంబై : వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆశించిన కామన్ మ్యాన్ మరోమారు నిరాశకు గురయ్యాడు. రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ ఈసారి కూడా పాలసీ రేటులో (రెపో రేట్) ఎలాంటి మార్పు చేయలేదు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన అనంతరం రెపో రేటును స్థిరంగా ఉంచేందుకు ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎంపీసీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటును మార్చకూడదని నిర్ణయించారు. రేపో రేట్ సహా కీలక బ్యాంక్ రేట్లను సమీక్షించేందుకు బుధవారం (03 ఏప్రిల్ 2024) ప్రారంభమైన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం, ఈ రోజుతో కలిపి మూడు రోజులు కొనసాగింది. సమావేశం అనంతరం, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ ఆర్బీఐ ఎంపిసి మీటింగ్ ఫలితాలను ప్రకటించారు. రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచాలని మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. రెపో రేటులో ఎలాంటి మార్పు చేయకుండా ముగిసిన ఏడో వరుస సమావేశం ఇది. ఈ ఏడాది జూన్‌లో ఆర్బీఐ ఎంపిసి తదుపరి మీటింగ్ ఉంటుంది. అప్పటి వరకు, మరో రెండు నెలల పాటు ఇదే రేట్ కొనసాగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఎంపీసీ చివరిసారిగా రెపో రేటును 14 నెలల క్రితం, 2023 ఫిబ్రవరిలో మార్చింది. అప్పట్లో రెపో రేటును 6.50 శాతానికి పెంచారు. రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఏప్రిల్ 03న ప్రారంభమై ఈ రోజుతో ముగిసింది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో, రెండు నెలల వ్యవధి చొప్పున మానిటరీ పాలసీ కమిటీ సమావేశం అవుతుంది. ఇలా ఒక ఫైనాన్షియల్ ఇయర్‌లో మొత్తం ఆరు మీటింగ్స్ జరుగుతాయి. ఏప్రిల్ 01, 2024 నుంచి ప్రారంభమైన 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది మొదటి ఎంపిసి సమావేశం. దీనికి ముందు, మార్చి 31, 2024తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆరు సమావేశాలు జరిగాయి, ఆ ఆరు సమావేశాల్లోనూ రెపో రేటు 6.50 శాతం వద్ద మార్పు లేకుండా కొనసాగించారు. ప్రస్తుతం చిల్లర ద్రవ్యోల్బణం 5 శాతానికి పైగానే కొనసాగుతోంది. రిజర్వ్ బ్యాంక్ దానిని 4 శాతం దిగువకు తీసుకురావాలని భావిస్తోంది. 2024 ఫిబ్రవరి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.09 శాతంగా నమోదైంది. మార్చి నెల గణాంకాలు ఇంకా విడుదలకాలేదు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు అద్భుతంగా ఉంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. మార్చి త్రైమాసికం లెక్కలు విడుదల కావాల్సి ఉంది. మార్చి క్వార్టర్‌తో పాటు, మొత్తం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 8 శాతానికి పైగా నమోదు కావచ్చని అంచనా వేస్తున్నారు. ఇటీవలి కాలంలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ తగ్గుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పరిస్థితి ఇప్పటికీ అనిశ్చితంగానే ఉందని ఆర్‌బీఐ గవర్నర్ చెప్పారు.

## దుర్గ మాంబ అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్ రాజ్

పరవాడ : పరవాడ మండలం వెన్నెల పాలెం పంచాయితీలో శ్రీశ్రీశ్రీ దుర్గ మాంబ అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు స్వాగతం పలికి, సాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ ఆలయం ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ రావు , వైసిపి నాయకులు గండి రవి, మాజీ ఖీఇఅూ చైర్మన్ చల్ల కనకారావు, వైసిపి నాయకులు వెన్నెల సింహాద్రి, పైల సత్యనారాయణ(బొబ్బిలి),మల్లు నాయుడు పాలెం సర్పంచ్ బోని నాయుడు , ఎడ్ల నాయుడు, దాడి ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులు... ?

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలను పరిశీలిస్తే.. సారు, కారు, 16 అంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. “ఢిల్లీ వెళ్తారు, గత్తర లేపుతారు, ప్రధానమంత్రి అవుతారు, మోడీని గద్దె దింపుతారు. హస్తినలో చక్రాలు తిప్పుతారు. అప్పట్లో పీవీ నరసింహారావు, ఇప్పట్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు..” అనే వ్యాఖ్యలు తెగ వినిపించేవి. భారత రాష్ట్ర సమితి అనుకూల మీడియా అయితే చేసిన ప్రచారంఅతి అనే స్థాయి కూడా దాటిపోయింది. కేవలం ఐదు సంవత్సరాలలో మొత్తం సన్నివేశం మారిపోయింది. 2018 ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచిన భారత రాష్ట్ర సమితి.. 2023 కి వచ్చేసరికి 39 ఎమ్మెల్యేలకు పరిమితమైంది. ఆ ఎమ్మెల్యేలలో ఒకరు మరణించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ ఓటమి నేపథ్యంలో ఒకప్పుడు మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కిటకిటలాడిన తెలంగాణ భవన్ నిర్మానుష్యంగా మారింది. పార్టీలో ఎవరు ఉంటారో, ఎవరు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు వరుస కేసులు, అరెస్టులతో పార్టీ పరువు గంగలో కలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలను నేపథ్యంలో టికెట్ ఇచ్చినా కూడా భారత రాష్ట్ర సమితిలోఉండే పరిస్థితి లేదు. అందుకు కడియం కావ్య ఉదంతమే తాజా ఉదాహరణ. తెలంగాణలో ఉద్యమ పార్టీగా చెప్పుకున్న భారత రాష్ట్ర సమితికి ఇలాంటి దుస్థితి వస్తుందని కేసీఆర్ కలలో కూడా ఊహించి ఉండరు. పరిస్థితి నానాటికి చేయి దాటుతున్న నేపథ్యంలో కేసీఆర్ గత నెల, ఈ నెలలో ఇప్పటికే మూడుసార్లు ప్రజల్లోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నాయకులతో మాట్లాడుతున్నారు. సంప్రదింపులు జరుపుతున్నారు. ఇక కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ క్యాడర్ తో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సన్నాహక సభల పేరుతో అధికార కాంగ్రెస్ మీద నిప్పులు చెరుగుతున్నారు. కవిత అరెస్టయి తీహార్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నప్పటికీ అటు కేటీఆర్, ఇటు కేసీఆర్ ఆ వ్యవహారాలు పర్యవేక్షించుకుంటూనే.. పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 10 సంవత్సరాలు ఒక వెలుగు వెలిగి.. అంతకుముందు ఉద్యమ పార్టీగా మన్ననలు అందుకున్న భారత రాష్ట్ర సమితికి ఇంతటి దుస్థితి రావడానికి కారణం



ఏంటి? అసలు ఏం జరిగింది? వీటన్నింటికీ గులాబీ శ్రేణులు నోరు మెదపక పోయినప్పటికీ.. తాజా పరిణామాలను చూస్తే తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులు చేయాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల అరెస్టు, ఎమ్మెల్యే, ఎంపీలు వలస వెళ్తుండడంతో.. కేసీఆర్ తెలంగాణ భవన్ వాస్తు పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ భవన్లోకి ఎంట్రీ తో పాటు ఎగ్జిట్ మార్గాలలో సమూల మార్పులు చేస్తున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటివరకు తెలంగాణ భవన్ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలకు భారత రాష్ట్ర సమితి నేతలు వాయవ్య గేటును ఉపయోగించేవారు. ఇకపై వాయవ్య గేటు నుంచి కాకుండా ఈశాన్య గేటు నుంచి రాకపోకలు సాగించాలని కేసీఆర్, ఇతర భారత రాష్ట్ర సమితి కీలక నేతలకు వాస్తు పండితులు సూచించారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈశాన్యం గేటు నుంచిరాకపోకలు సాగించేలా కొత్తగా ర్యాంప్ ఏర్పాటుచేశారు. వాయవ్య గేటు కూడా మూసి వేసినట్టు తెలుస్తోంది. సో.. మొత్తానికి భారత రాష్ట్ర సమితి ఓటమికి ఆ గేటు సరిగా లేకపోవడమే కారణమా? ఇప్పుడు గేటు సరి చేశారు కాబట్టి ఇకపై భారత రాష్ట్ర సమితికి అంతా లాభమే జరుగుతుందా.. పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటుందా? ఏమో దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# పాంచ్ న్యాయ్ తో కాంగ్రెస్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. 48 పేజీల మేనిఫెస్టోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ విడుదల చేశారు. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50% పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది.

పూర్తి హామీల జాబితా ఇదే...

1. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది.
2. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50% పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50% పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది.
3. ఆర్థికంగా వెనకబడిన వర్గాలు వర్గానికి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది.
4. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఇక ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు ఇస్తామని తెలిపింది.
5. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది.
6. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది.
7. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చింది. యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన, పెట్రోల డీజిల్ ధరల తగ్గింపు, రైల్వే ప్రైవేటీకరణ నిలిపివేత లాంటివీ ఈ మేనిఫెస్టోలో చేర్చింది.

# 7, 8 తేదీల్లో వానలు

హైదరాబాద్ : భానుడి ఉగ్రరూపంతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఫిబ్రవరి చివరి మాసం నుంచే ఎండల తీవ్రత ఉండగా... ఏప్రిల్ ఎంట్రీ కావటంతో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటిపోయాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. అత్యవసర పనులు అయితే తప్పా... మధ్యాహ్నం సమయంలో అసలు బయటికి వెళ్లవద్దని సూచిస్తున్నాయి. మరోవైపు వడగాల్పుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా మండలాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. ఫలితంగా వడదెబ్బ కేసులు కూడా పెరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.... తెలంగాణకు చల్లని కబురును మోసుకొచ్చింది వాతావరణశాఖ. ఓవైపు మండుతున్న వేసవితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా... తాత్కాలిక ఉపశమనం కలిగించేలా కూల్ న్యూస్ చెప్పింది. ఈ ఏప్రిల్ 7, 8 తేదీల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను కూడా జారీ చేసింది. ఈ మేరకు తాజా బులెటిన్‌ను విడుదల చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఏప్రిల్ 7వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడకక్కడ కురిసేఅవకాశం ఉందని పేర్కొంది. అయితే ఏప్రిల్ 8వ తేదీన పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని తెలిపింది. గాలి వేగం గంటకు 30-40 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వివరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఇక ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 08.30 గంటల లోపు పలు ప్రాంతాల్లో కూ?డా వర్షాలు పడొచ్చని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్ల, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 10వ తేదీన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు అక్కడకక్కడ కురిసే ఛాన్స్ ఉందని ఓ ప్రకటనలో వివరించింది. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చి నెల నుంచి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదవుతోంది. మార్చిలో మధ్య వాతావరణం సాధారణ స్థితికి చేరినా చివరి వారం నుంచి అధిక ఉష్ణోగ్రతలుకొనసాగాయి. ఏప్రిల్ నాటికి అవి మరింత పెరిగాయి. పగటి ఉష్ణోగ్రతల పెరుగుదలతో పాటు రాత్రి పూట ఉక్కపోత ప్రజల్ని వేధిస్తోంది. ఏసీలు, కూలర్లకు డిమాండ్ పెరిగింది. దేశ వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదయ్యే రాష్ట్రాల్లో ఏపీ తెలంగాణలు కూడా ఉన్నాయని ఇప్పటికే ఐఎండి ప్రకటించింది. గత ఏడాది కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయనే హెచ్చరికలతో జనం బెంబెలెత్తి పోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా అధిక ఉష్ణోగ్రతలతో హెచ్చుతగ్గులు కూడా అధికంగా నమోదైనట్లు అమెరికన్ వాతావరణ అధ్యయన సంస్థ క్లైమేట్ ప్రకటించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఏపీ, తెలంగాణల్లో వాతావరణాల్లో వస్తున్న మార్పులను విశ్లేషించారు. 1970 జనవరి 1 నుంచి 2023 జూన్ 30వరకు 53ఏళ్ల పాటు దేశంలో ఉష్ణోగ్రతలలో వచ్చిన మార్పులను అత్యాధునిక పద్ధతుల్లో విశ్లేషించారు. ఈ అధ్యయనంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఏటా ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.

# ఇసుకకు ప్రత్యామ్నాయం కనిపెట్టిన శాస్త్రవేత్తలు!

## ఇకపై ఇసుక అవసరం లేదు!

సాధారణంగా ఇళ్లు కట్టాలంటే చాలా డబ్బులతో కూడికున్న పని అని అందరికి తెలిసిందే. ముఖ్యంగా ఈ ఇళ్లు నిర్మాణ రంగంలో సిమెంట్ , ఇటుకులు ఐరెన్ తో పాటు.. ఇసుకకు కూడా ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతాయి. అయితే ప్రస్తుత కాలంలో పట్టణీకరణ,



భవన నిర్మాణలు క్రమంగా విస్తరించడంతో.. ఇక వాటి నిర్మాణ అవసరాల కోసం ఇసుక డిమాండ్ కూడా విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలోనే ఒక ట్రాక్టర్ ఇసుక 4 నుంచి 6 వేలు వరకూ ఉండటుంది. మరి మార్కెట్ లో ఇసుక ట్రాక్టర్ ఇసుక ధరలు భారీగా ఉండటంతో.. దీనికి ప్రత్యామ్నయం లేక కొనుగోలు చేయడం మానలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా సహజ ఇసుకకు బదులుగా నిర్మాణాలకు ఉపయోగపడే మెటీరియల్‌ను భారతీయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీంతో ఇకపై ఇసుక అవసరం లేకుండా నిర్మాణాలు చెపట్టవచ్చు. అదేలా అంటే.. ప్రస్తుతం భవన నిర్మాణలు పెరగడంతో.. మార్కెట్ లో ఇసుక ధర డిమాండ్ కూడా భారీగా పెరిగింది. ఇక వీటి ధరలు చూసి ప్రజలు షాక్ అవుతున్నారు. ఇక ఇలాంటి పరిస్థితుల్లో.. కాంక్రీట్ మిక్సింగ్‌లో ఇసుకకు ప్రత్యామ్నాయంగా మరేదైనా అందుబాటులోకి వస్తే అనే ఆలోచనతో బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్ సీ)కి చెందిన సెంటర్ ఫర్ సస్టయినబుల్ (సీఎస్టీ) శాస్త్రవేత్తలు పరిశోధన చేయడానికి ముందడుగు వేశారు. ఈ క్రమంలోనే రు. ఇసుకకు 'ప్రత్యామ్నాయ మెటీరియల్'ను కనుగొన్నారు. కాగా, ఈ మెటీరియల్ కు ముడిపదార్థాలు కార్బన్ డై ఆక్సైడ్, తవ్వి తీసిన మట్టి, భవన నిర్మాణాల వ్యర్థాలు! మట్టి, నిర్మాణాల వ్యర్థాల్లోకి ప్రత్యేక పద్ధతుల ద్వారా కార్బన్‌డై ఆక్సైడ్‌ను మిక్స్ చేసి ఇసుకకు ప్రత్యామ్నాయ పదార్థాన్ని రూపొందించారు. కాగా, ఈ మెటీరియల్‌ను ఉపయోగిస్తే ఇసుక కన్నా 20–22 శాతం మేర నిర్మాణాల్లో అధిక దృఢత్వం వస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సహజ ఇసుకకు బదులుగా కొంత మేర ప్రత్యామ్నాయంగా ఈ మెటీరియల్‌ను ఉపయోగించవచ్చునని, తద్వారా ఇసుక వాడకం తగ్గి పర్యావరణానికి మేలు కలుగుతుందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఇక ఈ సరికొత్త ఆవిష్కరణకు అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌరదీప్ గుప్తా బాధ్యతలు వహిస్తున్నారు అలాగే, దేశంలోని జీరో కార్బన్ లక్ష్యాలకు అనుగుణంగా తక్కువ కార్బన్ ప్రిఫ్యాబ్రికేటెడ్ బిల్డింగ్ ఉత్పత్తులను తయారు చేసే సాంకేతికతను అభివృద్ధి చేశామని సౌరదీప్ గుప్తా తెలిపారు. ఇక ఈ ఆవిష్కరణ విజయంవంతం అయితే.. ఎంతో మందికి మేలు జరుగుతుంది. ఎందుకంటే.. కనీసం ఒక 2BHK ఇళ్లు నిర్మించాలంటే 30 టన్నుల ఇసుక అవసరం ఉంటుంది. కనుక ఈ ఆవిష్కరణతో ఇసుకకు ప్రత్యామ్నాయం వస్తే కొంత మేరకైన ఖర్చు తగ్గుతుంది. మరి, ఇకపై సహజ ఇసుకకు బదులుగా ప్రత్యామ్నాయంగా కొత్త మెటీరియల్ అందుబాటులోకి రావడం పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలయజేయండి.







# హెూమ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత

చాలామందికి ఇల్లు కొనుగోలు అనేది వారి జీవితంలో అతి పెద్ద పెట్టుబడి మరియు మైలురాయి. ప్రతి ఒక్కరికి ఒక స్వంత ఇల్లు ఉండాలనే కోరిక ఉంటుంది, ఇది వారి అత్యంత విలువైన ఆస్తిగా మారుతుంది. కావున, సాధ్యమైన అన్ని మార్గాల ద్వారా మనం దానిని సురక్షితం చేసుకోవాలి. అయితే, అగ్నిప్రమాదం, ప్రమాదాలు, దోపిడీలు, ప్రకృతి వైపరీత్యాలు మరియు తీవ్రమైన ఆర్థిక నష్టం, మానసిక బాధను మిగిల్చే ఇతర ఊహించని సంఘటనల వంటి వివిధ ప్రమాదాలు మరియు సంభావ్య ప్రమాదాలతో ఇంటి యాజమాన్యం అనేది ముడిపడి ఉంటుందని గుర్తించడం ముఖ్యం. కేవలం ఒక హెూమ్ ఇన్సూరెన్స్, ఇన్సూర్ చేయబడిన వ్యక్తి ఇంటికి భద్రతా కవచాన్ని అందించే సమగ్ర పరిష్కారం అని చెప్పుకోవచ్చు, ఎందుకంటే ఇది ఊహించని అత్యవసర పరిస్థితులలో ఆర్థిక భద్రత మరియు మనశ్శాంతిని అందజేస్తుంది.

**హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీల రకాల గురించి మనం మరింత తెలుసుకుందాం:**

నివాస ప్రాంగణం కవర్: ఇది ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర మానవ నిర్మిత ప్రమాదాల కారణంగా ఇన్సూర్ చేయబడిన వ్యక్తి ఆస్తి యొక్క భౌతిక నిర్మాణానికి జరిగిన నష్టాలు లేదా డ్యామేజీని కవర్ చేస్తుంది. ఇది అగ్నిప్రమాదాలు, ప్రమాదాలు, విధ్వంసం, తుఫానులు, వరదలు, సైక్లోన్లు మరియు ఇతర అంచనా లేని ప్రమాదాల కారణంగా జరిగే నష్టాలకు కవరేజ్ అందిస్తుంది. ఇది గోడలు, పైకప్పు, పునాది మొదలైన వాటికి పూర్తిగా లేదా పాక్షికంగా జరిగే నష్టాన్ని కవర్ చేస్తుంది. ఆస్తి యజమాని ఈ కవర్ను పొందవచ్చు లేదా ఒకవేళ ఒప్పందంలో ఈ విషయం పేర్కొనబడి ఉంటే, అనగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఇన్సూర్ చేసే బాధ్యత అద్దెదారునిదేనని వ్యక్తపరచినట్లయితే వారు దీనిని పొందవచ్చు.

నివాస వస్తువుల కవర్: వస్తువుల ఇన్సూరెన్స్ ఫర్నిచర్, ఉపకరణాలు, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులు వంటి ఇంటి లోపలి వ్యక్తిగత వస్తువులను రక్షించడంపై దృష్టి పెడుతుంది. ఇది దొంగతనం, అగ్నిప్రమాదం, వాటర్ డ్యామేజ్ లేదా ఇతర కవర్ చేయబడిన ప్రమాదాల కారణంగా జరిగిన నష్టం లేదా డ్యామేజీలను కవర్ చేస్తుంది.

ఒకవేళ కస్టమర్ భవనం కోసం కాకుండా వస్తువులను మాత్రమే కవర్ చేయాలనుకుంటే ఇది ఉపయోగకరంగా ఉంటుంది, ఎందుకంటే అతను ఒక అద్దెదారుగా లేదా వేరొక విధంగా భవనాన్ని ఇన్సూరెన్స్ చేసే ఆసక్తిని కలిగి ఉండకపోవచ్చు.

**పబ్లిక్ లయబిలిటీ కవర్: ఇన్సూరెన్స్‌లోని ఈ విభాగం శారీరక గాయం, మరణం లేదా**

ఇన్సూర్ చేయబడిన వ్యక్తి ప్రాంగణంలో ఎవరైనా థర్డ్ పార్టీకి జరిగిన థర్డ్ పార్టీ ఆస్తి నష్టం కోసం చట్టపరమైన బాధ్యతను కవర్ చేస్తుంది మరియు అటువంటి అనుకోని ప్రమాదాల కోసం క్లెయిమ్ చేసినందుకు ఇన్సూర్ చేయబడిన వ్యక్తిపై చట్టపరమైన కేసు నమోదు చేయబడుతుంది కాబట్టి, ఈ ఇన్సూరెన్స్ వైద్య చికిత్స బిల్లులు మరియు/లేదా చట్టపరమైన ఫీజులు మరియు/లేదా ఏదైనా థర్డ్ పార్టీ ఆస్తి మరమ్మత్తులు లేదా పునరుద్ధరణను కవర్ చేయడానికి ఉపయోగపడుతుంది.

దోపిడీ కవర్: మీరు ఒక ఇంటి యజమాని అయినా లేదా అద్దెదారు అయినా, మీ ఇంటిలో ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్, ఆర్ట్వర్క్ లేదా ఇతర విలువైన వస్తువులు ఉంటే, ఒక దోపిడీ సంఘటన జరిగిప్పుడు మీరు ఆర్థికంగా నష్టపోవచ్చు. ఒకవేళ మీకు హెూమ్ ఇన్సూరెన్స్ ఉంటే, అలాంటి దోపిడీ కవర్ ఉపయోగకరంగా ఉండవచ్చు మరియు డబ్బును ఆదా చేసుకోవడంలో సహాయపడవచ్చు. ఎందుకంటే ఈ కవర్ అలాంటి నష్టాలను కవర్ చేస్తుంది, అంతేకాకుండా దొంగతనం జరిగిన సందర్భంలో కూడా రక్షిస్తుంది.

అద్దెదారు కవర్: బిల్డింగ్ నిర్మాణాల కోసం ప్రీమియం చెల్లించకుండా, అద్దెదారులు తమ ఇంట్లోని వస్తువుల కోసం కవరేజీని ఎంచుకోవచ్చు. ఈ ఇన్సూరెన్స్ అనేది ఎంచుకున్న మరియు అంగీకరించిన విధంగా ఖరీదైన ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు మరియు పెయింటింగ్లతో సహా మీ వస్తువులను రక్షిస్తుంది.

**హెూమ్ ఇన్సూరెన్స్ కింద అందించబడే ప్రయోజనాలను చూద్దాం:**

ఆర్థిక రక్షణ: మీకు ఒక సమగ్ర హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే మరియు కొన్ని ఊహించని సంఘటనల కారణంగా, అటువంటి నివాస ఆస్తి/వస్తువులకు నష్టం లేదా డ్యామేజీ జరిగితే, పాలసీ నిబంధనలు మరియు షరతుల ప్రకారం అలాంటి నష్టాల కోసం పరిహారం చెల్లించబడుతుంది. తాత్కాలిక జీవన ఖర్చుల కవరేజ్: ఇన్సూర్ చేయబడిన ఇల్లు దెబ్బతిన్నట్లయితే మరియు దానిని పునర్నిర్మించే వరకు లేదా పునరుద్ధరించబడే వరకు అక్కడ నివసించలేకపోతే, పాలసీ నిబంధనలు మరియు షరతుల ప్రకారం హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా వేరొక ఇంటి కోసం అద్దె కవర్ చేయబడుతుంది.


**మీ ఇంటిని పునర్నిర్మించుకోవడంలో సహాయపడుతుంది: ఊహించని విపత్తు**

కారణంగా ఇంటిని కోల్పోవడం మరియు దానిని మళ్లీ నిర్మించడం అనేది సవాలుతో కూడుకున్నది, అయితే మీ హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీ మీ ఇంటిని పునర్నిర్మించడం మరియు/లేదా పునరుద్ధరించడంలో మీకు సహాయపడుతుంది.

మనశ్శాంతి: హెూమ్ ఇన్సూరెన్స్ మీకు మనశ్శాంతిని అందిస్తుంది, ఎందుకంటే, ఈ పాలసీ సహాయంతో మీ ఇంటికి జరిగిన ఏవైనా నష్టాలకు మీరు మరమ్మత్తు చేయించగలుగుతారని, అలాగే, ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఆర్థిక సహాయాన్ని పొందగలరని నిశ్చింతగా ఉండవచ్చు హెూమ్ ఇన్సూరెన్స్ కవరేజ్ అనేది ఇంటి యజమానులందరికీ మరియు అద్దెదారులకు కూడా అవసరం. నిస్సందేహంగా మీ ఇల్లు మీ అత్యంత విలువైన ఆస్తి. అయితే, చాలా సరసమైన ప్రీమియంలలో లభ్యమవుతున్నప్పటికీ, మనలో చాలా మంది ఇంటిని హెూమ్ ఇన్సూరెన్స్ సురక్షితం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వరు. ఆర్థిక నష్టాన్ని కలిగించే ఊహించని సంఘటనలు ఎప్పుడైనా సంభవించవచ్చు కాబట్టి హెూమ్ ఇన్సూరెన్స్ అవసరం.

ఇది మీ బడ్జెట్కు ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు లేదా పునరుద్ధరణల ఖర్చు నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. మీరు మీ స్వంత ఇంటిని నిర్మించుకోవడానికి లేదా కొనుగోలు చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లయితే, మీ కొత్త ఇంట్లో ఆందోళన లేకుండా నివసించడానికి ఒక హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీని పొందండి.

**రచయిత:**
**మిస్టర్ గురుదీప్ సింగ్ బత్రా,**
**నేషనల్ హెడ్ ప్రాపర్టీ అండర్ రైటింగ్ (ఇడఎస్) మరియు రిస్క్ ఇంజనీరింగ్ సర్వీసెస్**





# పర్సనల్ యాక్సిడెంట్ కవర్ గురించి మీరు తప్పక తెలుసుకోవాల్సిన వివరాలు


మహమ్మారి తర్వాత ప్రజలు గుంపులుగా ప్రయాణం చేయడానికి బదులు తమ స్వంత వాహనాలను ఎక్కువగా ఉపయోగించడానికి ఇష్టపడుతున్నారు. రాబోయే కొత్త వైరస్లు కూడా ప్రజలు వారి రోజువారీ ప్రయాణంలో తీసుకునే జాగ్రత్తలను మరింతగా పెంచేలా ఉన్నాయి. రోడ్డుపై ప్రయాణించే వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది, దాంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. జీవితం మనం ఊహించలేనిది. అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏ సంఘటన ఎప్పుడు జరుగుతుంది అనేది మన ఊహకు అందని విషయం, కాబట్టి మనం ఎల్లప్పుడూ సిద్ధంగా మరియు ఆర్థికంగా పటిష్టంగా ఉండాలి ప్రయాణం మన దినచర్యలో ఒక భాగం మరియు ఆధునిక జీవితంలో అంతర్భాగం. మరొకరి తప్పిదం కారణంగా జరిగే ప్రమాదాల వంటి సంఘటనలకు మీరు గురి కావచ్చు. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ 2021లో దేశంలో 4 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలను నివేదించింది. 1 లక్ష మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు, దాదాపు 4 లక్షల మంది గాయపడ్డారు. దురదృష్టవశాత్తు, వారిలో 18–45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారే ఎక్కువగా ఉన్నారని తేలింది. ప్రమాదవశాత్తు మరణాల్లో దాదాపు 67% మంది ఉన్నారు. అందువల్ల, ఇంట్లో సంపాదించే ప్రతి సభ్యుడు ఒక పర్సనల్ యాక్సిడెంట్ పాలసీని కలిగి ఉండాలి, ఇది మిమ్మల్ని మరియు మీ ప్రియమైన వారికి ఆర్థిక భారం కలిగించే ఊహించని పరిస్థితుల నుండి కవర్ చేస్తుంది. తగినంత ఇన్సూరెన్స్ కవరేజీని కలిగి ఉండటం తప్పనిసరి, తద్వారా మీ కుటుంబం ఏదైనా సంఘటన నుండి ఆర్థికంగా రక్షించబడుతుంది. రోజువారీ జీవితాల్లో పని లేదా విశ్రాంతి కోసం తరచుగా ప్రయాణించే వ్యక్తులు పర్సనల్ యాక్సిడెంట్ పాలసీని కలిగి ఉండాలని సిఫార్సు చేయబడుతుంది.

**పర్సనల్ యాక్సిడెంట్ కవర్ అంటే ఏమిటి మరియు అది వీటిని కవర్ చేస్తుంది?**

పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ అనేది యాక్సిడెంట్ కారణంగా సంభవించే మరణం లేదా శాశ్వత పూర్తి వైకల్యం, శాశ్వత పాక్షిక వైకల్యం, తాత్కాలిక వైకల్యాల వల్ల కలిగే ఆర్థిక నష్టం నుండి మిమ్మల్ని మరియు మీ కుటుంబాన్ని కవర్ చేస్తుంది, అలాగే మీకు, మీ ప్రియమైన వారికి ఆర్థిక ఇబ్బందుల నుండి రక్షణ కల్పిస్తుంది. పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయడంలో అత్యంత ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే పాలసీదారుకు గాయం లేదా మరణం మరియు వైకల్యం సంభవించి వారి కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉన్నప్పుడు ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఈ పాలసీని కొనుగోలు చేయడానికి కనీస వయస్సు 18 మరియు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలు. ఇది ఫ్రాక్చర్ కేర్, ఇఎంఐ లేదా రుణ చెల్లింపులు మరియు విమానం, రోడ్డు అంబులెన్స్ సేవలు లాంటి కవర్లను కూడా అందిస్తుంది. ప్రాణాంతక లేదా తీవ్రమైన ప్రమాదం జరిగిన సందర్భంలో మీ పర్సనల్ యాక్సిడెంట్ పాలసీపై ఫ్యామిలీ కవరేజ్ మిమ్మల్ని, మీ జీవిత భాగస్వామి మరియు మీ పిల్లలను కవర్ చేస్తుంది. పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ శాశ్వత వైకల్యం సందర్భంలో ఆదాయ నష్టాన్ని ఎదుర్కోవడంలో మీకు సహాయం చేస్తుంది, ఇక్కడ పాలసీదారు ఆదాయానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల ఏకమొత్తంలో ప్రయోజనాన్ని అందుకుంటారు.

ఈ పాలసీ అడ్వెంచర్ టూరిజం పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ యాక్టివిటీలను కూడా కవర్ చేస్తుంది. వ్యక్తి గాలిలో, భూమిపై లేదా నీటిలో ఉన్నాడా, మంచు మీద ఉన్నాడా లేదా పర్వతాల్లో ఉన్నాడా అనే దానితో సంబంధం లేకుండా, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలో ప్రమాదవశాత్తు రక్షణ లేదా మరణం, వైకల్యాలు, ప్రమాదవశాత్తు హాస్పిటలైజేషన్ మరియు ప్రాథమిక వైద్య తరలింపు లాంటి వాటిని కలిగి ఉంటుంది. పర్సనల్ యాక్సిడెంట్ కవర్ అందించే కవరేజీలు ఏమిటి? యాక్సిడెంటల్ డెత్ కవరేజ్ ఒకవేళ పాలసీదారు మరణిస్తే, వారి నామినీ ఇన్సూర్ చేయబడిన మొత్తంలో 100% పరిహారం చెల్లింపు కోసం అర్హులు శాశ్వత పూర్తి వైకల్యం– ఒకవేళ వ్యక్తి శాశ్వత పూర్తి వైకల్యం కలిగి, చికిత్స ద్వారా నయం కాకపోతే మరియు పర్సనల్ యాక్సిడెంట్ పాలసీని కలిగి ఉంటే, వారు ఇన్సూరెన్స్ మొత్తంలో 200% వరకు చెల్లింపు కోసం అర్హత పొందుతారు శాశ్వత పాక్షిక వైకల్యం ఈ పాలసీ శాశ్వత వైకల్యంగా అర్హత పొందే గాయాలు మరియు అనారోగ్యాలను కవర్ చేస్తుంది. ఉదాహరణకు, వినికిడి లోపం, నరాలు దెబ్బతినడం, కంటి చూపు కోల్పోవడం, కాలు లేదా చేయి కోల్పోవడం మొదలైనవి తాత్కాలిక వైకల్యం– తాత్కాలిక వైకల్యం అనేది ఒక వ్యక్తి ప్రమాదానికి గురైన తర్వాత పరిమిత కాలం పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించే పరిస్థితిని సూచిస్తుంది. అలాంటి సందర్భాల్లో ప్రజలు వారి ఉద్యోగం కోల్పోవచ్చు లేదా అదనపు సెలవులు తీసుకోవాల్సి వస్తుంది, అప్పుడు వారు ఆదాయం నష్టాన్ని




ఎదుర్కొంటారు. ఈ పాలసీతో వారు జరిగిన నష్టానికి పరిహారంగా వారం వారీగా ప్రయోజనం అందుకుంటారు.

పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ ప్రయోజనాలు

ఈ పాలసీలోని ఉత్తమ భాగం ఏమిటంటే, ఇది సరసమైన ప్రీమియంలలో ప్రపంచవ్యాప్తపు కవరేజీని అందిస్తుంది. వెయిటింగ్ పీరియడ్ లేకుండా సంవత్సరం పాటు కవరేజీని అందించే ఒక పాలసీ. ఈ పాలసీ పిల్లల విద్య కోసం అలవెన్స్ ప్రయోజనాలను అందిస్తుంది మరియు ఏదైనా గాయం కారణంగా హాస్పిటలైజేషన్ బిల్లులను కవర్ చేస్తుంది. ఈ పాలసీ సైకిల్ లేదా మెట్లు లేదా రోడ్డుపై పడిపోవడం లాంటి చిన్న చిన్న గాయాలను కూడా కవర్ చేస్తుంది. ఈ పాలసీ సంబంధిత మరొక ఆసక్తికరమైన ప్రయోజనం ఏమిటంటే, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీని స్వతంత్రంగా లేదా హెల్త్ మరియు మోటార్ ఇన్సూరెన్స్ లాంటి ఇతర ఇన్సూరెన్స్ ప్రోడక్ట్లతో ఒక ప్యాకేజీలో భాగంగా కొనుగోలు చేయవచ్చు. ప్రతి సభ్యునికి అనేక కవరేజ్ ఆప్షన్లతో పాటు ఒకే పాలసీ ఒప్పందం కింద మొత్తం కుటుంబాన్ని కవర్ చేసుకోవచ్చు. మరణం అనివార్యమైనది, కానీ మరణించే సమయం మాత్రం కాదు. ఒకే సంఘటన కుటుంబాన్ని మానసికంగా మరియు ఆర్థికంగా నాశనం చేయవచ్చు. మీ కుటుంబ రక్షణ మరియు మీ స్వంత శ్రేయస్సు కోసం ఈ పాలసీని పొందడం ఉత్తమం. ఊహించని పరిస్థితి అనుకోకుండా వస్తుంది, మీ ఆర్థిక ప్రణాళికకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే, మన కుటుంబసభ్యులకు భద్రత కల్పించడానికి వారి కోసం ఏదైనా చేయాలని మనం ఎల్లప్పుడూ కోరుకుంటాము. మరణం లేదా గాయం సందర్భంలో మన కుటుంబాన్ని రక్షించాలనుకుంటే ప్రతి ఒక్కరూ ఒక పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయాలి. మీరు ఈ పాలసీని కలిగి ఉంటే, భవిష్యత్తుని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎందుకంటే పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ మిమ్మల్ని మరియు మీ కుటుంబాన్ని ఈ రోజు నుండే రక్షిస్తుంది!

**రచయిత: శ్రీ భాస్కర్ నేరూర్కర్,**
**హెడ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ టీమ్,**
**బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్**

## మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ నివాసంలో ఇఫ్తార్ విందు

మల్కాజిగిరి,ఏప్రిల్ 06 (ప్రజా కలం ప్రతినిధి)

రంజాన్ మాసం అల్విదా జుమ్మాను పునస్కరించుకొని మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు ఆకుల రాజేందర్ నివాసంలో మల్కాజిగిరి ప్రాంతంలోని మదర్సాలలో చదువుతున్న అనాధ పిల్లలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో



ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తానని ప్రజల ఐక్యమత్యం చాటేందుకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నానని ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## ఆర్యవైశ్య నాయకుడు కైలాస ప్రభాకర్ కు ఘన సన్మానం

గజ్వేల్:06 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు ఐవీఎఫ్ పట్టణ



అధ్యక్షులు కైలాస ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకొని శనివారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కైలాస ప్రభాకర్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, నాగేంద్రం, దొంతుల సత్యనారాయణ, మహేందర్, కొమురవెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## కొలువుదీరిన అమ్మవార్లు

### కొన్ని సంవత్సరాల కల నెరవేరిన వేళ అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 06.

గ్రామదేవతలకు ఘనంగా బోనాల ఉత్సాహాలను నిర్వహించిన గ్రామస్తులు. రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి కాలనీలో గ్రామదేవదులైన నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ, పోత లింగన్న ఉత్సాహాలను



గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం నిర్వహించిన ఈ ఉత్సవాలను ఇప్పుడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట వేద పండితులతో మంత్రోచరణతో గ్రామదేవతలను శనివారం గద్దలపైన ప్రతిష్టించారు. అనంతరం వేద పండితులకు గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. సాయంత్రం అమ్మవారికి అతి ఇష్టమైన బోనాలను ప్రతి ఇంటింటికి బోనాలను తీసి అమ్మవారికి సమర్పించారు. బైండ్ల పోతరాజుల వీరంగంతో, శివసత్తులతో ప్రజలు ఆకర్షతులయ్యారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, బైండ్ల పోతరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, ఏప్రిల్ 06, ప్రజా కలం ప్రతినిధి:

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆశ్రయ అనాధ శరణాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృధ్వి ఆధ్వర్యంలో వృద్ధులకు మరియు చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా వృద్ధులు మరియు చిన్న పిల్లలు దీవించినారు. ఆశ్రయ అనాధ శరణాలయంలో వృద్ధులు మరియు చిన్నపిల్లల తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం , రమేష్, ఆంజనేయులు చౌదరి సందీప్, రమాకాంత్, పూర్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్

### - ప్రభుత్వ అసమర్థ చర్యలతోనే ఎండుతున్న పంటలు....
### -గజ్వేల్ మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్: 06 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రభుత్వ అసమర్థ చర్యలతోనే రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గత తొమ్మిదేళ్ళ కెసిఆర్ పాలనలో వ్యవసాయమే ప్రధమ ప్రాధాన్యంగా భావించి కెసిఆర్ ముందు చూపుతో తీసుకున్న చర్యల ఫలితంగా రైతు తన కాళ్ళ మీద తను నిలబడే పరిస్థితికి వస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం సమస్యల్ని పట్టించుకోకుండా వ్యవసాయాన్ని తిరోగమనానికి నెట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చూపెట్టి కెసిఆర్ గారిని అప్రతిష్ట పాలు చేయాలనే కుట్ర బుద్ధితో గోదావరిలో ఇవ్వాల్టికి నీళ్లు వృధా పోతున్నా ఎత్తిపోయక రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరిగా విడుదల చేయక నేడు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితికి తీసుకువచ్చిందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య చర్యల ఫలితంగా పంటలు ఎండిపోయాయి కనుక ఎకరాకు 25వేల రూపాయల చొప్పున అందరు రైతులకు నష్టపరిహారం అందించాలి. 2014 కు ముందు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న తెలంగాణ కెసిఆర్ పరిపాలనలో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ గా మారిందని కానీ నేడు రైతులు తిరిగి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుదన్నారు. గతంలో వారం పది రోజుల్లో సరిగ్గా పంట పెట్టుబడికి టంచన్గా అందిన రైతుబంధు 100 రోజులు పూర్తయినా 5 ఎకరాల వరకు అందక పోవడం దారుణమన్నారు. ఒకే విడతలో 2లక్షల లోపు ఉన్న వ్యవసాయ రుణాలన్ని డిసెంబర్ 9వ తేదీన మాఫీ చేస్తానన్న ప్రభుత్వం నాలుగు నెలలు గడిసిపోయి కరువు కొరల్లో రైతాంగం విలవిలలాడుతున్న ఆ విషయాన్నే పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం సరియైన సమయంలో నాణ్యమైన కరెంటు అందించక పోవడం వల్ల మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి రైతుపై అదనపు భారం పడిందాన్నారు. అనేక వ్యయప్రయాసల మధ్య పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 500 రూపాయలు బోనస్ చెల్లించి పంటను కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతంగాన్ని ఏకంచేసి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల నాయకుల్ని కొనుగోలు చేయడం పై ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యాన్ని బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడంపై లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మాత్రమే రేవంత్ అనేక జిమ్మిక్కులు ప్రదర్శిస్తున్నారని కానీ తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని తప్పకుండ ఉద్దేశపూర్వకంగా పంటలకు నీళ్లు, కరెంట్ ఇవ్వకుండా ఎండబెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు తమ ఓట్లతో బుద్ధి చెప్పాలని అన్నారు.

## మహనీయుల జన్మదిన ఉత్సవాలు జయప్రదం చేయండి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 06.

ఏప్రిల్ 11న పీడిత ప్రజల విముక్తి ప్రదాతలు అయిన మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్సిరాముల జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకుని జరగబోయే బారి సభను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారుసిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశంలో మన తెలంగాణలో 90% ప్రజలు వేల సంవత్సరాలుగా కుల వ్యవస్థ కారణంగా అణచివేతకు, పీడనకు, వివక్షకు గురై విద్యకు, భూమికి, సంపదకు, రాజ్యాధికారానికి దూరమై దుర్భరంగా బ్రతుకుతూ తరతరాలుగా తమ జీవితాన్ని కోల్పోయారు అలాంటి ప్రజల బాధల నుండి విముక్తి కల్పించడానికి ఆ పీడిత సమాజం నుండే విముక్తి ప్రదాతలు జన్మించారు. వారే జ్యోతిరావుపూలే, డాక్టర్ అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్సీరాము లు వీరి సామాజిక, రాజకీయ యుద్ధం వలెనే నేడు 90% మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా మానవ హక్కుల పొంది బ్రతుకుతున్నారు. అందుకని మన బీసీ, ఎస్సీ ఎస్టీ ప్రజలు మన మహనీయుల పోరాట మార్గంలో నడిచి వారి ఆశయాలు ఫలించడానికి తెలంగాణలో మూడున్నర కోట్ల మంది మన ప్రజాబలగం ఒకటై రాజకీయ యుద్ధం చేయాలి రాజ్యాధికారాన్ని సాధించాలి అదే మనం మన మహనీయులకు అందించే ఘన నివాళి అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజున వేలాది మందితో భారీ సభను ఏర్పాటు చేయడం జరుగుతోంది దీనికి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు అందరూ భాగస్వాములు కావాల్సిందిగా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు గూని నందు, అర్జున్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం



**గజ్వేల్:06 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు శనివారంనాడు నిజామాబాద్ కోటగల్లీలోని హనుమాన్ దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా నుండి 4భజన మండలీల నుండి వచ్చిన 200మంది భక్తులు గోటి తలంబ్రాల్లో పాల్గొని 3గంటల పాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో ఓడ్లను ఒలిచి తలంబ్రాలు తయారుచేసి సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ రామకోటి చేస్తున్న సేవలు గుర్తించి భద్రాచలం నుండి 150 కిలోలు వడ్లు అందించడం జరిగిందన్నారు. వాటిని తలంబ్రాలుగా మార్చడానికి ప్రతి వాడలోను, ప్రతి గ్రామంలోనూ కోటి తలంబ్రాల దీక్ష చేపడుతున్నామన్నారు. లక్షమంది భాగస్వాములను చేస్తున్నమన్నారు. భద్రాచల కల్యాణంలో గోటితో ఓలిచినవి మాత్రమే వాడుతారన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మొదటిసారిగా మా నిజామాబాద్ జిల్లాకు రావడం దీనికి మూల కారకులు అయినటువంటి రామకోటి రామరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని కోరారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గజ్వేల్: 06 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ప్రతి పోలింగ్ బూత్ గెలుపు లక్ష్యంగా బిజెపి గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్. పట్టణంలోని 120 బూతులో బూత్ అధ్యక్షులు గడ్డమీది ప్రశాంత్, శక్తి కేంద్ర ఇంచార్జ్ మైస విజయ్ బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా తో కలసి బిజెపి గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ టిఫిన్ బైటేక్ నిర్వహించడం జరిగింది. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యెల్లు రాం రెడ్డి, బిజెపి గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ దేశానికి దేశభక్తి కలిగిన, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న పార్టీ ఉండాలని శామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామిక వాదులపైన, దేశభక్తికలిగిన నాయకులపైన హింసప్రయోగించి జైళ్లలో పెట్టారు. నియంతృత్వపు కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు జనతా పార్టీ ఏర్పాటు చేస్తే. యావత్ ప్రజానీకం జనతా పార్టీని ఆశీర్వదించారు. కానీ సంకీర్ణ పార్టీలతో కాకుండా ఉండాలని భావించి భారతీయ జనతా పార్టీని 1980 ఏప్రిల్ 6న పార్టీని ఏర్పాటు చేసారు. మచ్చలేని, దేశప్రజలు ప్రేమించే వాజిపేయిని అధ్యక్షునిగా నియమించుకున్నారు. ఆనాటినుండి ఎన్నో ఎత్తు–పల్లాలను చూసి, ఎన్నో అవమానాలు భరించిన బీజేపీ, దేశప్రజల ఆశీర్వాదం పొంది 2014 లో మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో సుపరిపాలన అందించడమే కాకుండా. దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇంకా ఈ పార్టీ ఎదగాలని అన్ని స్థాయిల్లో ప్రజల ప్రేమను పొంది, విజయాలు సాధించాలని కోరుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, కో కన్వీనర్లు సురేష్, మహేష్, బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు విజయ్, నర్సింహా, వెంకట్ గౌడ్, నాయిని సందీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఐల మహేందర్, కార్యదర్శులు కొన్నే రాజశేఖర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమరాణి, కోశాధికారి హరీకుమార్, బిజెపి నాయకులు అరవింద్, కిష్టాగౌడ్, హనుమంత్, పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ.

### మాజీ మంత్రి,మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్

మల్కాజిగిరి,ఏప్రిల్ 6 (ప్రజా కలం ప్రతినిధి)

దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని మాజీ మంత్రి,మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటెల రాజేందర్ ఉదయం మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద వాకర్స్ సమావేశం అయ్యారు,ఓల్డ్ నేరేడ్మెట్ లో పూజా కార్యక్రమంలో పాల్గొనారు అలాగా నియోజకవర్గ పరిధి లోని బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి వినాయక్ నగర్ డివిజన్ లో పార్టీ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపిన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశానికి దేశభక్తి కలిగిన,ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న పార్టీ ఉండాలని శామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ఏర్పాటు చేశారని,ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామికవాదులపైన, దేశభక్తికలిగిన నాయకులపైన హింసప్రయోగించి జైళ్లలో పెట్టారు నియంతృత్వపు కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు జనతా పార్టీ ఏర్పాటు చేసి యావత్ ప్రజానీకం జనతా పార్టీని ఐశ్వర్యవదించారని చెప్పారు.దేశప్రజలు ప్రేమించే వాజిపేయిని అధ్యక్షునిగా నియమించుకున్నారు. ఆనాటినుండి ఎన్నో ఎత్తు–పల్లాలను చూసి,ఎన్నో అవమానాలు భరించిన బీజేపీ,దేశప్రజల ఆశీర్వాదం పొంది 2014 లో మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని,ఈ పదేళ్లలో సుపరిపాలన అందించడమే కాకుండా దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది ఇంకా ఈ పార్టీ ఎదగాలని అన్ని స్థాయిల్లో ప్రజల ప్రేమను పొంది, విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గంలోని వివిధ కాలనీ అసోసియేషన్ సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, బిజేవైయం మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ తో పాటు పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 'రేవంత్ రెడ్డి నీకు ఇంకా డిసెంబర్ 9 రాలేదా?'

- రెండు లక్షల రుణమాఫీ ఎటుపాయే ?
- వంద రోజులు దాటిన కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు కాలేదు
- రైతులకు తక్షణమే వరికి రూ.500 బోనస్ ప్రకటించాలి
- వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- నాలుగు నెలల్లోనే 16 వేల కోట్ల అప్పు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ 'రైతుకు మద్దతు దీక్ష' లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్....




ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి నీకు ఇంకా డిసెంబర్ 9 రాలేదా గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీ ఎటుపాయే అని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మధ్యాహ్నం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గల తెలంగాణ తల్లి ప్రాంగణంలో వరికి రూ.500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం పోరుబాట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజులు దాటినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. రబీ సీజన్ ముగుస్తున్న ప్రస్తుత సమయంలో రైతులకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరికి 500 రూపాయల బోనస్ ప్రకటించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. గత ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పెన్షన్ దారులు తో పాటు అన్ని వర్గాల ప్రజలను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేవలం నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 16 వేల కోట్ల అప్పు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, మహిళలకు 2500 ఆర్థిక సాయం, 500లకే గ్యాస్ సిలిండర్, పెన్షన్ దారులకు 4000 రూపాయల పెన్షన్ వంటి ఎన్నో హామీలను ఇవాళ గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కొత్తగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి వాటిని కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు ప్రజలు దీనిని అంత గమనిస్తున్నారని సరైన సమయంలో వారికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతం చేసి తగిన గుణపాఠం చెప్పేలా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని ఆయన ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచార రథాలను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ లతోపాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

## : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### అశోకనగర్ లో క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ జిల్లా /ఖానాపూర్, 6 ఏప్రిల్ 2024.**

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్హెడ్ ట్యాంకులను, బోర్ల ను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగితెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డీఈ ఓ వాసంతి, ఎంపీడీఓ , తహసీల్దార్, ఎంపీఓ, ఏపీఓ, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

**జెడ్పిహెచ్ఎస్, ఎంపిహెచ్ ఎస్ పాఠశాలలను సందర్శించిన కలెక్టర్**

అనంతరం జిల్లా కలెక్టర్ ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ ఎస్, కెజిబివి పాఠశాలలను, అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి చేయవలసిన మరమ్మత్తులు పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

# ముగిసిన 'బాల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు'

## - అన్నదానంలో భారీగా పాల్గొన్న భక్తులు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న బాల హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నేటితో ముగిసాయి. ఉత్సవాలలో భాగంగా మూడవ రోజైన శనివారం ఉదయం 8 గంటలకు శాంతి పాఠము, ఆవాహిత దేవత పూజ, మూల మంత్ర హోవనము, యంత్ర ప్రతిష్ట, రుద్రపంచ సూక్తాభిషేకము, ధూపదీప మహా నైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పము, బలిపూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ముద్ర ప్రతిష్టాపన ముగిసిన తర్వాత ఆనందంతో భక్తులు బాణసంచా కాల్చి జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేశారు. దీంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న బాల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ముగిశాయి. ఈ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు శ్రవణ్ కుమార్ రాజు, బిజెపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దేడ్ల నర్సింలు, నరేష్ పీకే, మండల అధికార ప్రతినిధి సాయికిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు నాగం గోపికృష్ణ, బాలరాజు, సుఖేందర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు సంతోష్, అనిల్ నాయక్, నీల రవి, తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాసాగర్ గ్రామంలో బూత్ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన 44 సంవత్సరాల లో భారతీయ జనతా పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు



దేశ హితం కోరి చేసిందన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ ఖ్యాతిని పెంచే విధంగా పరిపాలన చేసిన పార్టీ బిజెపి అని, భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే భారతదేశం విశ్వ గురువుగా నిలుస్తుందని వారు తెలిపారు. అనంతరం గ్రామంలోని వడ్ల కల్లం వద్ద రైతులతో కలిసి టిఫిన్ బైఠక్ ఏర్పాటు చేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలును గురించి వాకాబు చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను నిట్ట నిలువునా మోసం చేసి, నియంతలా పాలిస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెద్దెడ్ల నర్సింలు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే , బీజేవైఎం మండల అధ్యక్షులు మహేందర్, బిజెపి నాయకులు సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, సాయి కిరణ్ యాదవ్, ఆంజనేయులు, పర్వయ్య, తిరుపతి,సతీష్, హరినాథ్ రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





గజ్వేల్ నియోజకవర్గం:06 ( ప్రజా కలం ప్రతినిధి ) భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం ములుగు గ్రామంలో 236, 237, 238, 239వ బూత్ లో జెండా ఆవిష్కరణ అదేవిధంగా వాగున్నతి విలేజ్ కార్యక్రమం చేయడం జరిగింది అదే విధంగా. టిఫిన్ బైటెక్ చేయడం జరిగింది రానున్న పార్లమెంట్ ఎన్నికలో ప్రతి ఇంటికి వెళ్ళి బీజేపీ ప్రభుత్వం చేసిన పనులను చేస్తున్న అభివృద్ధిని ఓటరులకి తెలియజేస్తూ ప్రతి బూత్ లో సగానికి పై ఓట్లు లక్ష్యంగా వచ్చే విధంగా పని చేయాలి అని కార్యకర్తలు దిశ నిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, జిల్లా మహిళా జి.ఎస్ కట్ట భాగ్యలక్ష్మి మండల ఉపాధ్యక్షులు బట్టు ఎలంధర్ రెడ్డి, కొండు నర్సింలు యూవ మోర్చా అధ్యక్షులు కిట్టు యాదవ్, ఎస్ టి మోర్చా అధ్యక్షులు కూతాడి అశోక్, కార్యదర్శులు సుంకరి రమేష్, గుర్రాల నరసింహులు, ఉప్పరి మల్లయ్య, బూత్ అధ్యక్షులు గుర్రాల కరుణాకర్, కిషోర్, మణికంఠ, రవి, వీరేష్, కర్ణాకర్, వినోద్, శ్రీకాంత్, అరవింద్, కిట్టు యాదవ్, మహేష్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ, టీవీఎస్ ఎక్సెల్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని వీకేవి ఫంక్షన్ హాల్ ఎదురుగా గల మెదక్-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఈనెల 4న జరిగిన ఓ రోడ్డు ప్రమాదం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ప్రమాదంలో టీవీఎస్




ఎక్సెల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెల్లుట్ల పేట గ్రామానికి చెందిన చట్టబోయిన నర్సింలు అనే వ్యక్తి ఉదయం 6:30 గంటల ప్రాంతంలో తన టీఎస్ 17డి 4903 నెంబర్ గల టీవీఎస్ ఎక్సెల్ పై వి కె వి ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన రహదారిపైకి వస్తుండగా టీఎస్ 16 యుబి 2754 నెంబర్ గల లారీ రాంగ్ రూట్లో అతివేగంగా వచ్చి అతడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింలు కుడి కాలుకి, తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యుల సమాచారం ఇచ్చారు. నర్సింలు భార్య చట్టబోయిన వీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లడంతో ఫిర్యాదు చేయడం ఆలస్యమైనట్లు ఎస్సై తెలిపారు.

# 200 బూత్ లో బిజెపి జెండా ఆవిష్కరించిన మార్కంటి ఏగొండ

గజ్వేల్:06 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో అయిదవ వార్డులో 200 వ బూత్ లో రైతు నాయకుడు మార్కంటి ఏగొండ బీజేపీ సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కంటి ఏగొండ మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్ పెయి, లాల్ కృష్ణ అద్వానీ ల ఆధ్వర్యంలో 1980 ఏప్రిల్ 06 భారతీయ జనతా పార్టీ స్థాపించబడ్డదన్నారు. నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి - బట్టు అంజిరెడ్డి

గజ్వేల్:06 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ లో ఐఓసి భవనం పక్కన కాలీ ప్రదేశంలో కీర్తిశేషులు కొత్త బాబురావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ టోర్నీ లో ములుగు వర్సెస్ గజ్వేల్ క్రికెట్ టీం తలపడగా ములుగు క్రికెట్ టీం లో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పాల్గొని అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని విద్యార్థులు చిన్ననాటి నుండే విద్య తో పాటు క్రీడల్లో



రాణించాలని అలాగే నేటి యువత సెల్ ఫోన్ లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలతో మానసిక స్థైర్యం కలుగుతుందని గజ్వేల్లో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించాలన్నారు.

# ఆర్యవైశ్య నాయకుడు కైలాస ప్రభాకర్ కు ఘన సన్మానం




గజ్వేల్:06 ఏప్రిల్ (ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు ఐవీఎఫ్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకొని శనివారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కైలాస ప్రభాకర్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సీ సంతోష్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, నాగేంద్రం, దొంతుల సత్యనారా యణ, మహేందర్, కొమురవెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యాలయంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం సందర్భంగా జెండా ఆవిష్కరించిన కురాకుల వెంకటేశ్వర్లు

అడ్డగూడూర్/ప్రజా కలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ,అడ్డగూడూరు 54,58వబూత్ టిఫిన్ బైటక్ సమావేశం సందర్భంగా జెండా ఆవిష్కరించిన తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు అనంతరం బూత్. నాయకులు



కార్యకర్తల నుద్దేశించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూత్ లో370 ఓట్లు సాదించేందుకు ప్రతీ ఓటర్ లబ్ధిదారులకు మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు40 రోజులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు ఓబిసి మండల అధ్యక్షుడు మరాఠీ కుమార్ ప్రధాన కార్యదర్శి కొతోజు నవీన్ జిల్లా మహిళా నాయకులు కూరాకుల అరుణ,మండల మహిళా నాయకులు ఆసర్ల మంజుల, బూత్ అధ్యక్షులు పూలపల్లి క్రిష్ణా రెడ్డి. అనంతచారి,రంగయ్య ,దశరథ, కవిత,సుహాసిని,ధన్ రెడ్డి, యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభకు బయలుదేరిన అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూరు/ప్రజాకలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రం నుండి శనివారం నాడు హైదరాబాదు లోని తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ జన



జాతర బహిరంగ సభకు భారీ జన సమీకరణతో అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య ఆధ్వర్యంలో బయలుదేరిన అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, విద్యార్థి నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు,

## శ్వేతార్కలో ఘనంగా జరిగిన శని త్రయోదశి పూజలు

**వరంగల్ ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి):**

స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో కొలువై ఉన్న కాకి వాహనముతో జేష్ఠ సమేతముగా ఉన్న శనీశ్వర స్వామి వారికి త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దేవాలయ పరిపాల నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక శని యంత్ర పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శని త్రయోదశి మన దేవాలయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి పూజా కార్యక్రమాలు చేసుకుంటారు అని ఈ పద్ధతిలో శనిపుజలు చాలా అరుదుగా జరుగుతుందని శనిసింగణపూర్ లో ఇలా పూజ చేస్తారని అక్కడి తరువాత మళ్ళీ ఇక్కడే ఈ పద్ధతిలో పూజలు చేస్తామని అన్నారు. పూజానంతరం అన్నపూర్ణ భవన్లో అన్నదానం కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు మేనేజర్ లక్క రవి సిస్టర్ మేజర్ దుర్గం సుధీర్, పిఆర్ఓ మణిదీప్ ఎలక్ట్రికల్ మేనేజర్ శ్రీనివాస్ పుల్యాల అరుణ్ రెడ్డి శ్రీనివాసరావు పద్మ దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాటి హరికృష్ణ స్వామి మనోజ్ ఉపాధ్యాయ రోహిత్ త్రిపాఠి హర్షిత్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చే పాఠశాలలో మౌళిక వసతుల కల్పన

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 06 (ప్రజా కలం ): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చే పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పై సదుపాయాలను క్షేత్రస్థాయి లో పనులను పరిశీలించి ఫైనల్ ఎస్టిమేషన్ నివేదికలు త్వరగా సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున వీసీ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య , ఇ ఇ, పి ఆర్, ఈ ఈ ఆర్ అండ్ బి, ఎం ఏ యు డి, ఆర్ డబ్ల్యు స్, ఈ డబ్ల్యూ ఐ డి సీ అధికారుల తో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మౌలిక వసతులు అవసరమైన పాఠశాలలను సందర్శించి నిర్వహించాల్సిన పనుల ఫైనల్ ఎస్టిమేషన్ ను రూపొందించి వెంటనే పంపాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్ మరమ్మతులు, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ



పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల పర్యవేక్షణ పనుల వ్యయ అంచనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసి పక్కాగా ప్రతిపాదన రూపొందించాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారానే పూర్తి చేయాలన్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఏ పాఠశాలలో ఏఏ పనులు చేపట్టాలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులలను కొన్నింటిని గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన పాఠశాలలను కూడా గుర్తించి త్వరగా నివేదిక సమర్పించాలన్నారు. మౌలిక వసతులకల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, డిఆర్ డిఎ పిడి సాంబశివరరావు, మెప్మా అధికారి అనిల్ ,ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్ , ఈ డబ్ల్యూ ఐడీసీ, పంచా యతీ రాజ్ , ఏ ఎం ఓ రవీంద్ర రాజ్, టి ఎస్ ఈ డబ్ల్యూ ఓ డి సి, డిప్యూటీ ఈఈ బుగ్గయ్య , ఈఈ దుర్గ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు.




సంస్థాన్ నారాయణపురం.
ఏప్రిల్ 6. ప్రజాకలం.

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చలో తుక్కుగూడ కార్యక్రమాన్ని తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. తెలంగాణ జన జాతర కు మునుగుడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఇట్టి సభను విజయవంతం చేయాలని ఈరోజు తుక్కుగూడకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జండా ఊపి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాచకొండ రమేష్ బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిడి బాల్రెడ్డి ఏపూరి గోపాలు చిలుకూరి శ్రీనివాసులు అందే యాదయ్య జక్కలయాదయ్య మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరపోయిన యాదయ్య బలుగూరి శివ బలుగూరి నవీన్ గునిగంటి రాజు గౌడ్ విడం సాయి కిషోర్ రేవనపల్లి గోపాలు గుండమల్ల మల్లేష్ కట్ట గాలి రోషన్ వనమోని వెంకటేష్ గవ్వల బిక్షపతి శిఖల మెట్ల హేమేందర్ సంగిశెట్టి తిరుమలేష్ లింగంపల్లి నరసింహ ఉప్పల నాగరాజు ఉప్పల వెంకటేశం సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఘనంగా బీజేపీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు.

**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 6 (ప్రజా కలం)**

భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోగల వివిధ గ్రామాలలో BJP ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల బూత్ అధ్యక్షుల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో భాగంగా BJP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి గారు అల్లందేవిచెర్వు,సర్వేలు గ్రామాలలోని ఆయా బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ మరియు టిఫిన్ బైటక్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 1980లో ఆవిర్భవించిన BJP 1984లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కేవలం 2 సీట్లతో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టి ఇంతితై వటుడింతయి అన్న చందంగా 303 సీట్లకు ఎదిగి తిరుగులేని శక్తిగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించి,రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్ల మైలురాయిని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతున్నామని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతుబంధు 15000 రూపాయలు ఇస్తామని రైతులను,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు ,4000 రూపాయల పెన్షన్ ఇస్తామని పెన్షన్ దారులను మోసం చేయడమే కాకుండా 6 గ్యారంటీలు,66 పథకాల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారన్నారు, BJP భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన బూర నర్సయ్య గౌడ్ గారిని అఖండ మెజారిటీతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ కు పంపించాల్సిన బాధ్యత భువనగిరి పార్లమెంట్ ప్రజలదేనని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 6 బూత్ లలో, వావిల్లపల్లి,పుట్టపాక, చిమిర్యాల,మహ్మదాబాద్, కొత్రతండా,పొర్లగడ్డ తండా, గుడిమల్కాపురం గ్రామాలలోని బూత్ లలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా,జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,నందగిరి జగత్ గౌడ్,సూరపల్లి శివాజీ,జక్కర్తి బిక్షపతి మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ ముదిరాజ్,ఏనుగు బుచ్చి రెడ్డి,యువమోర్చ అధ్యక్షులు ఉప్మాగుల గిరిబాబు గౌడ్,మండల ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేష్ యాదవ్, గొల్లూరి యాదగిరి,కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,సూరపల్లి జవహర్,గూడూరు ఇంద్రసేనా రెడ్డి,సుర్వి సురేష్ గౌడ్,చిలివేరు వెంకటేష్,గుండు రాజుగౌడ్,ఈదుల కిరణ్ ముదిరాజ్,సుర్వి లింగస్వామి గౌడ్,రాపర్తి ప్రదీప్ గౌడ్,కొత్ర శోభన్ నాయక్, వీరమళ్ళ జంగయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ కి మార్చాలని అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ శ్రీనివాస్ కు వినతి పోచమ్మ గడ్డ 8వ వార్డ్ ప్రజలు

**శంషాబాద్, ఏప్రిల్ 06, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల కేంద్రం పోచమ్మ గడ్డ 8వ వార్డ్ లో కరెంటు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని పోచమ్మ గడ్డ 8వ వార్డ్ ప్రజలు తెలిపారు. వోల్టేజ్



ఎక్కువ తక్కువ అవ్వడం వలన పోచమ్మ గడ్డ లో ఉన్న ఇండ్లల్లో టీవీలు , ఫ్రిజ్లో, ఫ్యాన్స్ కాలిపోవడం అదేవిధంగా సింగిల్ ఫేస్ ఉన్నటువంటి దాన్ని త్రీ ఫేస్ కి మార్చాలని పోచమ్మ గడ్డ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ శంషాబాద్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ శ్రీనివాస్ కి దరఖాస్తు అందజేశారు. తక్షణమే విద్యుత్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న బిజెపి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్

**మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)**

భారతీయ జనతా పార్టీ 44వ అవిర్బావ దినోత్సవం సందర్బంగా తుక్కుగూడ మున్సిపల్ లో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్,కౌన్సిలర్ రాజమోని రాజు, కల్లెం కృష్ణ గౌడ్, నరేంద్ర, రాజేష్,రాజు, నర్సింగ్ రావు, బరిగెల శ్రీధర్ గౌడ్, కుంభం యాదవ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## జన జాతర సభకు తరలి వెళ్లిన కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో జరుగుతున్న జన జాతర బహిరంగ సభకు కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సరికొండ పాండు, రాంరెడ్డి, గుండ్ర సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సరికొండం జగన్, వీరా రెడ్డి, చిర్ర సాయిలు, మంద సాయిలు, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అడ్డగూడూరు 06 ఏప్రిల్ 2024 (ప్రజాకలం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని ఆజింపేట గ్రామానికి చెందిన మారోజు శ్రీనివాసచారి తండ్రి అంజయ్య సుమారు వయసు 35 సంవత్సరాలు పనుల నిమిత్తం ఘట్కేసర్ నుండి శుక్రవారం రాత్రి 11 గంటలకు పాటిమట్ల ఎక్స్ రోడ్ లో దిగి తన గ్రామానికి నడుచుకుంటూ వెళ్తుండగా డి పి ఆర్ వెంచర్ దగ్గరలో సుమారు రాత్రి సమయం 11గం"లకు గుర్తు తెలియని వాహనం డికొని తలకు బలమైన గాయం కావడంతో సమాచారం తెలుసుకున్న అడ్డగూడూరు పోలీసులు ఆ వ్యక్తిని108 అంబులెన్స్ లో భువనగిరి ఏరియా హాస్పిటల్ తరలించడంతో డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారని ఒక ప్రకటనలో ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## తుక్కుగూడ బహిరంగ సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు

### - అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్



**శంషాబాద్, ఏప్రిల్ 06, (ప్రజా కలం)**

తెలంగాణ కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో సభను విజయవంతం చేయడానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్, శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, కార్పొరేటర్ టింకు రెడ్డి, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్, లలిత్, అంకల శ్రీనివాస్ , ప్రవీణ్ యాదవ్ , మీట్టు, ఎంపిటిసి అశోక్ , రమేష్ , సిహెచ్ శేఖర్ శ్రీధర్ రవి నాయక్ సంజు రాఖీ చింతబాయ్ లింగం దేవేందర్ ప్రవీణ్ జగదీష్ కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మాతృదేవోభవ అనాధలకి దుప్పట్లు పంపిణీ

### -మీర్పేట్ కార్పొరేటర్ నరేందర్ కుమార్

మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్ లో ఉన్న మాతృదేవోభవ అనాధ ఆశ్రమం చేస్తున్న సేవా కార్యక్రమాలు మీ అందరికి తెలిసిన విషయమే. మనమే సంతోషంగా ఉంటే సరిపోదు మనకు తోచినంతలో పది మందికి సహాయ సహకారాలు అందించాలి అనే గొప్ప సంకల్పంతో ఈరోజు మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి 125 మంది అనాధ మానసిక వికలాంగులకు 13వ డివిజన్ మీర్పేట్ కార్పొరేటర్ మొక్క నరేందర్ కుమార్(నందు) అందరికీ దుప్పట్లు పంపిణీ వేసుకోడానికి పాదరక్షలు కూడా అందించడం జరిగింది. 13వ డివిజన్ మీర్పేట్ కార్పొరేటర్ మొక్క నరేందర్



కుమార్ 125 మంది అనాధల తరపున ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దిక్కు మొక్కు లేని మతిస్థిమితం కోల్పోయిన అనాధలను తీసుకువచ్చి కూడు, గూడు, గుడ్డ అందించి అనాధలకు అన్నీ తానే అయ్యి కంటికి రెప్పలా చూసుకుంటున్న ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ని నందు కొనియాడడం జరిగింది. ఇలాంటి వారికి సేవా కార్యక్రమాలు చేయడం అందరికి సాధ్యం కాదని,గట్టు గిరికి ఉన్న గొప్ప సంకల్పమే తనని ఇలా ముందుకు నడిపిస్తుందని హర్షం వ్యక్తపరిచారు. అలాగే ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి మతిస్థిమితం లేని అనాధలకు మీ వంతు సహాయ,సహకారాలు అందించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ మీర్పేట్ కార్పొరేటర్ మొక్క నరేందర్ కుమార్(నందు) వారి మిత్రులు ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్

కల్వకుర్తి, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

కల్వకుర్తి అసెంబ్లీ తలకొండపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ



అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ లో కేవలం రెండు ఎంపీ స్థానాల నుండి 303 స్థానాలాకు విస్తరించడం జరిగింది. మల్లి ముచ్చటగా మూడోవసారి దేశ ప్రధానిగా నేత మోదీ 400 ఎంపీలను గెలిపించుకొని ప్రధాని కావడం పక్క అని బీజేపీ పార్టీలో నిజాయతి, కల్గిన ధర్మంగా ఉన్న కార్యకర్తలు ఉన్నారని, మోదీ పాలనలో ఒక్క అవినీతి లేని మకుటం లేని మహారాజు మోదీ దేశ ప్రజల ఆశీర్వాదం బీజేపీ పార్టీ కి ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు శాంతకుమారి యాదయ్య ,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం మండల అధ్యక్షులు ఈసారి శ్రీకాంత్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్,సాయిరాం ,బీజేవైఎం ఉప అధ్యక్షులు యట్టి రాజు, దుగ్గపురం రవి,పోషయ్య మధు, వెంకటేష్,సురేష్ పాల్గొన్నారు.

## యశ్వత కుటుంబానికి 5000 ఆర్ధిక సహాయం

### అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక

మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

వింత వ్యాధితో సరిగ్గా నడవలేక పోతున్న యశ్వత కుటుంబానికి 5000 రూపాయలు అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక ఆర్థిక సహాయం చేశారు. హన్మకొండ జిల్లా, ఖాజీపేట్ మండలం, బాపూజీ నగర్ కాలనీ లో ఉంటున్న తోకల సర్వేశ్ – ప్రేమలతల కూతురు యశ్వత మానసిక స్థితి సరిగ్గా లేక వింత రోగం సోకి సరిగ్గా నడవలేను స్థితిలో ఉందని, ఏదైనా సహాయం అందించాలని వారి తల్లితండ్రులు కోరడంతో వారికి అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000/- ఆర్థిక సహాయం అందించటం జరిగింది. దాతలు ఎవరైనా వారి కుటుంబానికి సహాయం చేయాలనుకుంటే యశ్వత తండ్రి : 6300812559 నంబర్ కు సప్రదించవలసిందిగా కోరారు.







## ఇక్కడ కొండా – అక్కడ మోడీదే అధికారం

### : అందెల శ్రీరాములు

### బూత్ అధ్యక్షులు, కార్యకర్తల బలమే శ్రీరామరక్ష

మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

ఇక్కడ కొండా – అక్కడ మోడీదే అధికారం అని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ బాలాపూర్ లో జరిగిన బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశం కోసం – ధర్మం కోసం పని చేసే పార్టీ కావడం వల్లే దేశ ప్రజల చూపు ప్రధాని మోడీజీ వైపు ఉందన్నారు. అధికారం గురించి పాకులాడల్సిన పని లేదన్నారు. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ లో కేవీఆర్ – ఢిల్లీలో 3వ సారి నరేంద్రమోడీ గారు కాషాయం జెండా ఎగరేయటం ఖాయం అన్నారు. బూత్ అధ్యక్షులు, కార్యకర్తల బలమే బీజేపీకి శ్రీరామరక్ష అన్నారు. మోడీజీని చూసి ఓట్లు అడిగితే ఇతర పార్టీలకు ప్రధాని అభ్యర్థి పేరు చెప్పే దమ్ము లేదన్నారు.

శ్రీరాములు యాదవ్. ఈ సందర్భంగా దశాబ్దాలుగా పార్టీకి సేవ చేస్తున్న సీనియర్లను సన్మానించారు అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు కొంతం సంపత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో జీఎస్ జోరాల ప్రభాకర్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి, గుండె నాగార్జున, పన్నాల భార్గవ్ రెడ్డి, స్వీకృత్ రెడ్డి, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం, గుండె గణేష్, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, క్యారగారి అరవింద్, భాను తేజ, కామల్ల కుమార్, బంద్యాల శంకర్ రెడ్డి, కోడూరు మల్లేష్, మల్లేష్ ముదిరాజ్, నాలిక శివ, బాబులు, సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అవసరమైతే తప్ప బయటికి రావద్దు

### -జాగ్రత్తలు పాటిస్తూ ఎండ తీవ్రత నుండి సురక్షితంగా ఉండాలి

### -బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వినోద్ గౌడ్



శంషాబాద్, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

అవసరమైతే తప్ప బయటికి రావద్దు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వినోద్ గౌడ్ అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో మండుతున్న ఎండల నుంచి జాగ్రత్తలు తప్పని సరి వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ నాలుగు నుంచి ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలని కూల్‌డ్రింక్‌కు బదులు మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఉత్తమం ఎండ నుంచి ఇంటికి వచ్చిన వారు నిమ్మరసం తాగాలని వేసవి ఉపశమనం కోసం కర్బూజ, దోసకాయలు, ఇతర పండ్లను తీసుకోవాలి.

సాధ్యమైనంత వరకు నల్లటి దుస్తులు ధరించకుండా బాగా వదులుగా ఉండే దుస్తులను ధరించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటలలోపు పని ముగించుకుని ఇంటికి చేరాలని బయటకు వెళ్లే వారు ఎండ నుంచి రక్షణ కోసం కూలింగ్ గ్లాసెస్, టోపి, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలని మసాలాతో కూడిన ఆహారానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలని ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలని వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలని అన్నారు. చల్లటి నీటితో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలని బాధితులని ఫ్యాన్ కింద ఉంచాలని సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలలో ఆశించిన మార్పు లేనిచో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని వినోద్ గౌడ్ తెలిపారు.



## ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడినే గెలిపించాలి:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఔట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ... ఒకప్పుడు వర్షాకాలం వస్తే చాలు ముంపుకి గురి అవ్వడం, వేసవికాలం వస్తే చాలు త్రాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడేవారని గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరదనీటి సమస్యను, త్రాగునీటి సరఫరా చేయడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దాదాపు పూర్తి చేశామని రానున్న రోజుల్లో కూడా బండారి లేఔట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాజకీయ నాయకుడు ప్రజల సంతోషాల్లోనే కాకుండా కష్టాల్లోను తోడున్నపుడే నిజమైన నాయకుడిగా ఎదుగుతాడని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు గడించిన లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటూ అభివృద్ధి రెట్టింపు అవుతుందన్నారు.

ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్ జ్యోతి నర్సింహారెడ్డి, రవికాంత్, చందు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చికోటి ప్రవీణ్ ను సన్మానించిన దయాకర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:06 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు దయాకర్ రెడ్డి చేకోటి ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ చికొటి ప్రవీణ్ మేము ఇటీవల గజ్వేల్– ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన రాఘవేంద్ర హోటల్ కు చికోటి ప్రవీణ్ వచ్చిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్ళే క్రమంలో మా రాఘవేంద్ర హోటల్ కు వచ్చిన చికోటి ప్రవీణ్ హోటల్ నిర్వహణ బాగుందని వినియోగదారుల మందన్న పొందే విధంగా ముందుకు సాగాలని సూచించారు అని అన్నారు





## చలో తుక్కుగూడ

### జన జాతర బహిరంగ సభకు తరలిన తలకొండపల్లి కాంగ్రెస్ శ్రేణులు

### మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం తత్యం

### తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

తలకొండపల్లి, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న"జన జాతర బహిరంగ సభ"కు తలకొండపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తుక్కుగూడకు బయలుదేరారు. జన జాతర బహిరంగ సభకు వెళ్లే వాహనాలకు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి జోగు రమేష్ పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, నాయకులు తిరుపతి రెడ్డి డేవిడ్ భాస్కర్ బిక్షపతి, రమేష్,సత్యం కృష్ణ వెంకటయ్య,మార్చ వెంకటయ్య,పద్మ సాయిలు, మురారి,సుధాకర్, యాదగిరి,కృష్ణయ్య,నరసింహ,ప్రభాకర్ కృష్ణయ్య,శ్రీరాములు,శ్రీను,నాగరాజు,శ్రీను, ఆంజనేయులు, లింగం,జంగయ్య దుర్గా మహేష్, కలయ్య,రాజు,ఎర్ర లక్ష్మయ్య, శ్రీను,జంగయ్య యాదయ్య,ఎడ్ల శ్రీను,యాదయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యం వెల్లివిరిసే పవిత్ర మాసం రంజాన్:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి జీతేపీర్ దర్గాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీక హైదరాబాదు నగరంలో ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ఎంతో భక్తి శ్రద్ధాలతో నిర్వహిస్తూ ఉపవాస దీక్షలు నిర్వహిస్తారన్నారు. నగరవాసులు ఎంతో పవిత్రంగా భావించే జీతే పీర్ దర్గా ఆవరణలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, కాసాని సుధాకర్ ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సతీష్, డివిజన్ అధ్యక్షులు శ్రీకర్ గుప్తా, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, యువ నాయకులు కాసాని వీరెష్, జీతేపీర్ దర్గా ప్రెసిడెంట్ సయ్యద్ ఫరూక్ అలీ, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర సభకు భారీగా తరలిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ విచ్చేసి



ఎన్నికల మానిఫెస్టోని విడుదల చేయుచున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ మ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, పున్నారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ , మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, INTUC నాయకులు కార్యకర్తలు కలిసి ఈ సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ ని కలిసిన కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ ని మినిస్టర్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వర్ హర్షం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com